జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :174 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 09 ఆదివారం 2025





సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు

## చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

పార్లమెంటరీ నిబంధలనే అసెంబ్లీలు పాటిస్తాయి

ప్రపంచ భాషలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం

ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్


2లో..


2లో..

## సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు మోసం

దిశ యాప్‌ను కాపీ కొట్టి మహిళాశక్తి పెట్టారు

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

మహిళా దినోత్సవం జరుపుకోవడం సిగ్గుచేటు

పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవంలో రోజా


2లో..

## పోసానికి వరుస షాక్‌లు

20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు

# ఆడవాళ్ల జోలికి వస్తే...అదే చివరి చూపు



ఒంగోలు: మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది

కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్

రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం

2లో..

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్


2లో..

## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు



నితిన గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం

రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం

ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు

త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంబిస్తారు

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2లో..


2లో..

## మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత


2లో..

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్

రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

**గాంధీనగర్:** గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

## పోసానికి వరుస షాక్‌లు

విజయవాడ: సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. పోసానికి ఈ నెల 20వ తేదీ వరకు విజయవాడలోని సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.శనివారం సీఎంఎం కోర్టులో పోసానిని పోలీసులు హాజరు పరిచారు.. అయితే, తనపై అక్రమంగా కేసులు పెట్టారని న్యాయాధికారికి చెప్పారు పోసాని.. ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు.. నేను అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాను అని న్యామూర్తి ఎదుట గోడు వెల్లబోసుకున్నారు.. నాకు గుండె జబ్బు, పక్షవాతం వంటి రుగ్మతలు ఉన్నాయన్నారు.. తన ఆరోగ్య పరిస్థితిపై న్యాయమూర్తికి వివరించిన పోసాని.. కోర్టు హాల్లో గతంలో తనకు జరిగిన ఆపరేషన్ గురించి కూడా న్యాయమూర్తికి చూపించారు.. పోసాని చెప్తున్న ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విన్నారు న్యాయమూర్తి..

అయితే, పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా జైలు నుంచి వియవాడలోని భవానీపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు.. వైద్య పరీక్షల తర్వాత విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపర్చారు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేష్.. వారి కుటుంబ సభ్యులు దూషించడం, సోయల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ జనసేన పార్టీకి చెందిన శంకర్ ఫిర్యాదు చేయడంతో భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ కేసులో భాగంగానే పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా నుంచి విజయవాడకు తీసుకొచ్చారు.. అయితే, పోసాని కృష్ణ మురళికి ఈ నెల 20వ తేదీ వరకు సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.

## సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు మోసం

అమరావతి:సూపర్ సిక్స్ పేరుతో మహిళలను నట్టేట ముంచారని మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు.. మీకు మహిళా దినోత్సవాన్ని జరుపుకునే హక్కు లేదంటూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇందుకు బధ్యత వహించాలని వారిపై మండిపడ్డారు .. ఏపీలో చంద్రన్న దగ, చంద్రన్న పగ, చంద్రన్న పంగనామం, చంద్రన్న వెన్నుపోటు మాత్రమే అమలవుతున్నాయన్న ఆమె.. చంద్రబాబు మోసాలపై ఏపీ మహిళలు ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. వైకాపా కార్యాలయంలో జరిగిన మహిళాదినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. . సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. దిశ యాప్‌ను కాపీకొట్టి మహిళాశక్తి అని తీసుకుని వచ్చారని అన్నారు. రోజుకు 70 మంది మహిళలు, వృద్ధుల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. జగన్ హయాంలో దిశా పీఎస్‌లు, యాప్ తెచ్చి రక్షణ కల్పించారు.. చంద్రబాబు మళ్లీ యాభై వేలకు పైగా బెల్టుషాపులు పెట్టారు.. తల్లికి వందనం పేరుతో మహిళలకు పంగనామం పెట్టారు.. ఇదేనా మహిళలకు మీరిచ్చే గౌరవం అంటూ దుయ్యబట్టారు. నిరుద్యోగ మహిళలు, యువతులను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు రోజా.. మహిళలు తిరగబడతారని చంద్రబాబుకు అర్ధం అయింది.. అందుకే శక్తియాప్ పేరుతో యాప్ ని తెస్తున్నారు.. జగన్ తెచ్చిన దిశా యాప్‌ని చంద్రబాబు కాపీ కొట్టారని ఆరోపించారు.. మహిళా భద్రత గురించి కేబినెట్‌లో ఏనాడూ చర్చించలేదు.. కానీ, గంజాయి, మద్యం వ్యాపారుల ప్రయోజనాల గురించి చర్చించారని మండిపడ్డారు. చంద్రబాబు, అనిత సొంత నియోజకవర్గాల్లో గంజాయి విపరీతంగా అమ్ముతున్నారు.. 30 వేల మంది మహిళలు అక్రమ రవాణా అయ్యారని చెప్పిన పవన్ కల్యాణ్.. ఇప్పుడు ఏం చేస్తున్నారు? మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయటం పవన్ కే చెల్లిందని విమర్శించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేక పోతున్నారు.. కేంద్రంలో కూడా మీ కూటమి ప్రభుత్వమే ఉన్నప్పుడు ఎందుకు సీబీఐ విచారణ చేయించలేకపోయారు..? కనీసం, సుగాలి ప్రీతి తల్లికి ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వటం లేదు.. జనసేన నేతల చేతిలో మోసపోయిన మహిళలకి ఏం న్యాయం చేశారు అని నిలదీసిన ఆమె.. అసలు, మహిళా దినోత్సవం జరుపుకునే హక్కు పవన్ కల్యాణ్‌కి లేదన్నారు. మహిళల కన్నీటి శాపనార్ధాలకు కూటమి ప్రభుత్వం పతనం అవుతుంది.. ఉచిత బస్సు పేరుతో అన్యాయం చేశారు.. తగిన సమయంలో మహిళలే చంద్రబాబుకు బుద్ధి చెప్తారని మాజీ మంత్రి ఆర్కే రోజా హెచ్చరించారు.

## సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను

హైదరాబాద్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాగ్సవాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు.చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు..

ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు



హైదరాబాద్: రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

హైదరాబాద్,: కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరపున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

## మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

హైదరాబాద్:మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు. 'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం. మహిళలలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి. ఇళ్లలో మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా అన్నది ఆలోచించాలి. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారు. అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది' అని చెప్పారు.

## మహిళా రక్షణలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

విజయవాడ: మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్టా ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు చేశారు. మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారంవిజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. టు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ ... కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్టాక్ర్ చట్టాలు. ఉన్నా... ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. డిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ÷ర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు.

# చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

న్యూఢిల్లీ: శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని ఐటీశ్రాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు.హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫీ ÷నైల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు.

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

**నిజామాబాద్:** డీలిమిటేషన్ వల్ల దక్షిబూదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు.కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

### సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్

### రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్-2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని

మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.



జాతీయ దినపత్రిక Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
ఉదయం న్యూస్

# సంపాదకీయం

## పార్లమెంటులో రచ్చ కానున్న డీ లిమిటేషన్ !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్దం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా

లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ధి పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

## అనారోగ్యంతో మృతి చెందిన తలారి పెద్ద పుల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన: వైయస్సార్ సిపి మండల సెక్రెటరీ వరికుటి రాజారెడ్డి

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

శిరివెళ్ళ:(గుంప్రమాన్ దిన్నె)బీ మండల పరిధిలోని గుంప్ర మాన్ దీన్నె గ్రామంలో తలారి పెద్ద పుల్లయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మండల వైసిపి



సెక్రెటరీ వారి వరికూటి రాజారెడ్డి తలారి పెద్ద పుల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పెద్ద పుల్లయ్య కుటుంబానికి వరికూటి రాజారెడ్డి పరామర్శించి భూస్థాపితం ఖర్చుల నిమిత్తం 5000 రూ. కుమారుడు సుబ్బారాయుడికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి జానకి, తలారి చిన్న స్వామి, వైఎస్ఆర్సిపి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ.

**ఉదయం న్యూస్ వనపర్తి**

మౌలిక సదుపాయాల కల్పన కోసం 4,66,94,238 కోట్ల రూపాయలను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొసీడింగ్స్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ చేకూరినట్లు వనపర్తి శాసనసభ్యులు సభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు గత పదేళ్ల పాలనలో %దీ=ా% ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిందే తప్ప నిరుపేదలకు కేటాయించిన ఇండ్ల నాణ్యతలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు

నిరుపేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో, విద్యుద్దీకరణ, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి నివేదించిన అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి గారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన



909 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 4,66,94,283కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారుఖిల్లా ఘణపురం మండలంలోని.. గార్లబండ తండా కు చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు కర్నే తండా షాపూర్ కు చెందిన 5 డబల్ బెడ్ రూమ్ లకు కోతులకుంట తండాకు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు మామిడిమాడ గ్రామానికి చెందిన 40 డబల్ బెడ్ రూములకు ముందరితండాకు చెందిన 15 డబుల్ బెడ్ రూమ్ లకు సల్కేలాపురం గ్రామానికి చెందిన 50 డబుల్ బెడ్ రూమ్ లకు తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకుపెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 100 డబుల్ బెడ్ రూమ్ లకుపెబ్బేరు కు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా కు చెందిన 17 డబల్ బెడ్ రూమ్ లకువనపర్తి పీర్లగుట్టకు చెందిన 144 డబల్ బెడ్ రూమ్ లకు పీర్లగుట్టకు చెందిన 150 డబుల్ బెడ్ రూమ్ లకు వనపర్తి రాజపేటకు చెందిన 96 డబల్ బెడ్ రూమ్ లకువనపర్తి మండలం చిట్యాల కు చెందిన 294 డబులు బెడ్ రూమ్ లకు నిధులు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు అడిగిన వెంటనే స్పందిస్తూ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు

## సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర.

**ఉదయం న్యూస్ వనపర్తి**

మహిళలు శ్రమజీవులు వారిని గౌరవించడం మన బాధ్యత.అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు.చదువు ఒక్కటే ప్రామాణికం కాదు చేసే ప్రతి పనిని దైవంగా భావించడం నిజమైన చదువు. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ మంత్రి. మహిళా దినోత్సవం సందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి.వాసంతి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా మహిళలతో కలసి ఉత్సవాలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్ధులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం బి.ఆర్.ఎస్ మాజీ మహిళా ప్రజాప్రతినిధులను వాసంతి సన్మానించారు. మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డి వృద్ధులకు





స్వయంగా వడ్డించి బోజనాలు ఏర్పాటు చేసారు. గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో మహిళల నాయకులు డాక్టర్.నిర్మల, మహిళా అధ్యక్షురాలునాగమ్మ,నందిమ ల్ల.శారద,ప్రమీలమ్మ,సుదర్శనమ్మ,మణెమ్మ,శివమ్మ,ఈశ్వరమ్మ,గోవిందమ్మ,షేమిం మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు. రైతు బంధు,రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానావస్థలు పడుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య, ఉంగ్లమ్.అలేఖ్య,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్,వనం.రాములు,రాళ్ళ.కృష్ణయ్య,కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,మాణిక్యం,దిలీప్ రెడ్డి,జగన్నాథం నాయుడు,గంధం.పరంజ్యోతి,చిట్యాల.రాము,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేల్ లో 600 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత లారీ స్వాధీనం చేసుకున్న బద్వేలు అర్బన్ పోలీసులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలులో రోజుకో అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం.ఇటీవల గోపవరం మండలంలో ఎన్ స్పోర్ట్స్ మెంట్ అధికారులు ఒక లారీ స్వాధీనం...ఈరోజు బద్వేల్ నాలుగు రోడ్ల కూడలిలో శనివారం పోలీసులు మరో లారీ స్వాధీనం..లారీలో తరలిస్తున్న 600 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు... బియ్యం శాంపిల్స్ తీసి రెవిన్యూ అధికారులకు పంపిస్తున్నామన్న సిఐ రాజగోపాల్...మైదుకూరు నుండి చెన్నై వెళ్తుండగా పట్టుకున్న పోలీసులు...

## అప్పుల బాధతో మృతి చెందిన కుటుంబానికి టిడిపి నేతలు ఆర్థిక సహాయం

**కారంపూడి, ఉదయం న్యూస్, మార్చి 08**



:కారంపూడి పట్టణానికి చెందిన బైక్ మెకానిక్ పెనుగొండ్ల బ్రహ్మయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు శనివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సాయంగా ఇరవైవేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్ లో కూడా అన్ని విధాలుగా ఆ కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటాం అని చెప్పి వారికి భరోసాగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోటి సత్యం, జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, మాజీ కో ఆప్షన్ సభ్యులు తండా మస్తాన్ జానీ, పలిశెట్టి రాఘవ,తోటనరసింహరావు,బొమ్మిన శేషగిరి, బొల్నేది కోటేశ్వరరావు,రెస్టారెంట్ సుబ్బారావు,పేసుగొండ్ల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్ట్...

**కొలిమిగుండ్ల, మార్చ్ 8, (ఉదయం న్యూస్):**





కొలిమిగుండ్ల మండలంలోని బెలుము సింగవరం గ్రామంలో మనోహరమ్మ అనే మహిళపై ఆమె భర్త చిన్న వెంకటరామిరెడ్డి రోకలిబండతో దాడి చేయగా ఆమె తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు భర్త చిన్న వెంకటరామిరెడ్డి పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో చిన్న వెంకటరామిరెడ్డిని అంకిరెడ్డి పల్లె గ్రామ సమీపంలో అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు శనివారం నాడు తెలిపారు.

## టీటీడీ క్యారమ్స్ డబుల్స్ విజేతలు గా నిలిచిన చీర్ల కిరణ్.. జింకల రమేష్ జట్టు

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాలలో భాగంగా ఈ రోజు జరిగిన పురుషుల క్యారమ్స్ డబుల్స్ ఫైనల్స్ లో చీర్ల కిరణ్, జింకల రమేష్ జట్టు విజేతలుగా నిలిచింది. రన్నర్ గా చంద్రశేఖర్ రెడ్డి, సురేష్ జట్టు నిలిచింది. (స్కోర్ 29 - 01)

## జనగణనతో తేలనున్న అసలు జనాభా

**న్యూఢిల్లీ:** మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్ధవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో

ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్ధతిలో సాగడం మంచిపద్దతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటీసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్దంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# హెూంమంత్రి అనితకు లేడీ కానిస్టేబుల్ ప్రశ్న..?

**విజయవాడ, ఉదయం న్యూస్**




మంచి ప్రశ్న అడిగారని ప్రశ్నించిన కానిస్టేబుల్ ని మెచ్చుకున్న హెూమ్ మినిస్టర్ముఖ్యమంత్రి దృష్టికి తాను తీసుకెళతానన్నారు
విజయవాడలో పోలీసులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.
అక్కడ మహిళా పోలీసులకు ఏవైనా సందేహాలు, ప్రశ్నలు ఉంటే అడగొచ్చన్నారు. ఓ మహిళా కానిస్టేబుల్ ప్రసూతి సెలవులు గురించి అడిగారు. మూడో బిడ్డను కంటే సెలవు ఇవ్వరా అంటూ అడిగారు. చాలా మంచి ప్రశ్న అంటూ హెూంమంత్రి అనిత కానిస్టేబుల్‌ను మెచ్చుకున్నారు
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్వంగా విజయవాడ పోలీసులు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వేడుకలు నిర్వహించగా హెూంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా మహిళా పోలీసులను వారి సందేహాలు, ప్రశ్నలు ఏవైనా ఉంటే అడగమంటూ హెూంమంత్రి అవకాశం ఇచ్చారు. అయితే శ్రుతి అనే లేడీ కానిస్టేబుల్ అడిగిన ప్రశ్నలకు హెూంమంత్రి ఫిదా అయ్యారు.

ఇద్దరు పిల్లల కంటే ఎక్కువమందిని కనమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలకే ప్రసూతి సెలవు ఇస్తున్నారు మరి మూడో బిడ్డను కనేవారికి ప్రసూతి సెలవులను ఇస్తారా? అంటూ హెూంమంత్రి వంగలపూడి అనితను కానిస్టేబుల్ శ్రుతి ప్రశ్నను అడిగారు. వెంటనే స్పందించిన హెూంమంత్రి. చాలా మంచి ప్రశ్న అడిగారని ప్రశంసించారు. కానిస్టేబుల్ శ్రుతిని మెచ్చుకుని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తాను తీసుకెళ్తానని చెప్పారు.
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సందర్భాల్లో రాష్ట్రంలో ఎక్కువ మంది పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల కోసం ఎక్కువ మంది పిల్లల్ని కనాలి అన్నారు. భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయే అవకాశం ఉంది అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు అధికంగా ఉండగా దక్షిణాది రాష్ట్రాల్లో బాగా తగ్గింది అన్నారు. ఈ క్రమంలోనే కానిస్టేబుల్ చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తూ మూడో బిడ్డను కంటే ప్రసూతి సెలవులు ఇస్తారా అని ప్రశ్నించారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు అంతార్జీతయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, మాతృ సమానులైన మహిళామణులకు నా శుభాకాంక్షలు. మహిళా దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ కాదు. ఇది సమాజ బాధ్యత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తోంది. మహిళలకు ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడం కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించిన విషయం తెలిసిందే. తాజాగా 2025- 26 వార్షిక బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా రూ. 4,332 కోట్లు కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశాం. అలాగే దీపం 2 స్కీమ్ కింద 90.1 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అంగన్ వాడీ సెంటర్ల బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నాం. మీ భద్రత, గౌరవం, సాధికారతకు కట్టుబడి ఉన్నామని తెలియజేస్తూ మరొక్క మారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.

# నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో డీఎస్పీ సార్ కే ప్రమోద్ సార్ గారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని కడప రోడ్డు వైపు ఉన్న మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా జరిగాయి సభా వేదికగా డి.ఎస్.పి ప్రమోద్ గారు సైకాలజిస్ట్ తిరుపతి ఐఐటి నీరజ మేడం గారు టౌన్ ఎస్ఐ షేక్ నగీనా మేడం గారు అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ పిరదోస్ అంజుమ్ గారు వైస్ ప్రిన్సిపాల్ శారా మేరీ విజయ్ కుమారి గారు వృక్షయజ్ఞం సేవ కమిటీ అధ్యక్షురాలు లావణ్య మేడం గారు పాల్గొని సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ మహిళా ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు కోసం వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం పోటీలు వకృత్వ పోటీల విజేతలైన విద్యార్థులకు డీఎస్పీ సార్ బహుమతి ప్రధానం చేశారు పోలీస్ మహిళా ఉద్యోగులకు సర్టిఫికెట్స్ గిఫ్ట్ బహుమతి ప్రధానం చేశారు మహిళలకు శాలువతో పూలమాలతో డిఎస్పి సార్ సన్మానం చేశారు ఈ సందర్భంగా సభ ఆవరణలో భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహిళల చిత్రపటాలు క్రీడారంగంలో రాణించిన చిత్రపటాలు భారతదేశంలో ఆదర్శంగా మార్గదర్శకంగా స్పూర్తిగా ఉన్న ఆదర్శ మహిళలను చిత్రపటాల స్టాల్స్ ను ప్రదర్శించడం జరిగింది ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డిఎస్పి కె ప్రమోద్ సర్ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశం అంటే భారత మాత ఒక తల్లి స్వరూపం స్త్రీలు సృష్టికి మూలం ఇండియన్ సొసైటీలో ఉమెన్ పిల్లర్ తెలుపుతూ భారతదేశంలో చాలా రంగాలలో మహిళలు రాణిస్తున్నారని తెలుపుతూ మహిళ సాధికారతకు మార్పు అన్నది మొదట కుటుంబ వ్యవస్థలో అబ్బాయిలు అమ్మాయిలు సమానంగా ఒకే రీతిలో చూడటం చదువు విషయంలో గానీ ఏ విషయంలో అయినా అసమానతలు లేకుండా చూడాలన్నారు విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు అబ్బాయిల అమ్మాయిల విషయంలో ఆలోచన పరిధిని గమనించి మంచి వైపు నడిపించి జనరల్ ఈక్వాలిటీ భావనను పెంపొందించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించాలి నేటి బాలికలైన విద్యార్థులు రేపటి మహిళలు కావున వారికి మనోధైర్యం ఆత్మవిశ్వాసం లక్ష్యం జీవితములో సాధించాలన్న భావన పెంపొందించాలి

# బోధి పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 08**



: పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వృద్ధాశ్రమాల నుండి వృద్ధులను ఆహ్వానించి, వారిని ఘనంగా సన్మానించి, రుచికరమైన భోజనాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, విద్యార్థులకు పెద్దల విలువను అర్థం చేసుకునేలా, వారి అనుభవాల నుంచి నేర్చుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దలు(వృద్ధులు) తమ జీవితంలో ఎదుర్కొన్న కష్టసుఖాలు, పోరాటాలు, సంప్రదాయాలు, కుటుంబ విలువల గురించి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ అనుభవ కథనాలు పిల్లలకు జీవిత పాఠాలుగా నిలిచాయి. విద్యార్థులు కేవలం వృద్ధులను గౌరవించడం మాత్రమే కాకుండా, వారి ఆర్థిక స్వావలంబనను పెంచేందుకు కూడా సహాయపడ్డారని, పెద్దలను గౌరవించే మన సంస్కృతిని, వారిపట్ల ప్రేమను, బాధ్యతను కలిగించే విధంగా ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు తెలుసుకోకలిగారని పాఠశాల కరెస్పాండంట్ సునీత రెడ్డి అన్నారు. అలాగే, చిన్న చిన్న సహాయాలు పెద్దలకు ఎంతో సహాయపడతాయని, మానవత్వం అనే విలువ మన
జీవితంలో ఎంతో ముఖ్యమని డైరెక్టర్ కళ్యాణ్ రామ్ అన్నారు. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో చేసిన ఈ
కార్యక్రమం పెద్దల ముఖాల్లో చిరునవ్వు తెచ్చింది. ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలి అనే ఆకాంక్షతో, ఈ మంచి మనసుతో ముందుకు సాగుదాం అని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎన్హెచ్ఆర్పిసి ...

**తాడిపత్రి, మార్చి 8, (ఉదయం న్యూస్):**



తాడిపత్రి పట్టణంలోని హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, ఎన్ హెచ్ఆర్పిసి, నేషనల్ చైర్మన్ ఆర్కే కంబగిరి స్వామి ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షుడు నరసింహులు, రాష్ట్ర ఎడ్యుకేషనల్ చైర్మన్ రమణయ్య, బీసీ సెల్ కడప జిల్లా చైర్మన్ విజయ, అనంతపురం జిల్లా మహిళా చైర్మన్ ఉమామహేశ్వరీని సంస్థ తరఫున మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు . సంస్థ తరఫున మహిళలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఆమెను జాతీయ మన మహిళ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**




2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అధికారిజిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన గిటే మహేష్ బాబాసాహెబ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ నుండి బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.
అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. జిల్లా పరిధిలోని సామ్యాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

# మహిళలు విద్యావంతులైతేనే సమాజాభివృద్ధి చెందుతుంది




కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 08 :**

మహిళలు విద్యా వంతులు అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళల హక్కుల సాధన కోసం రాజ్యాంగ బద్దంగా పోరాటం చేసి తమ హక్కులు సాధించుకోవాలని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్ నాథ్ అన్నారు. లెనిన్ నగర్ కార్డ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎమ్ లత అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, జనాభా లో సగం మహిళలు వున్నారని స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ మహిళలకు ఇప్పటికీ సరైన అవకాశాలు లేవని, ప్రభుత్వ%శీ% సరైన అవకాశాలు కల్పించినప్పటికి విద్య లేకపోవడం వల్ల అవి మహిళ లకు చేరలేదు అని అన్నారు. ఈ కార్యక్రమం లో పి. దయామని మాట్లాడుతూ, స్త్రీ అన్నీ సమస్యలకు కేంద్ర బిందువు అవుతుందని,ఇంటిలో అన్నీ పనులు మహిళలే చేస్తున్నారు అని అలాగే మగవాళ్ళతో సమానంగా పనిచేస్తున్నా, సమాన వేతనం దక్కట్లేదని అని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వై.సునీత మహిళలకు, బాలికలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏవి నాగేశ్వరరావు.

స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమం. 8 నుండి 17 వరకు

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమానికి కొనసాగిస్తుంది. అందులో భాగంగా నేడు తిరుపతి సుందరయ్య నగర్ శాఖ పరిధిలో ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏవి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం దోబీ ఘాట్ వృత్తిదారుల సమస్యలు తెలుసుకుని ఏవి నాగేశ్వరరావు మరియు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఇరువురు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజల వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకొని వాటిపై ఆందోళన చేపట్టడం కోసం సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం చేపట్టిందని అందులో భాగంగా నేడు సుందరయ్య నగర్ లో ప్రారంభించడం జరిగిందని అన్నారు. స్థానిక ప్రజలు కరెంటు చార్జీలు గతంలో కంటే ఇప్పుడు నాలుగు రెట్లు అదనంగా చార్జీలు వస్తుందని ఎక్కువ భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన లబ్ధిదారులకు పెరాలసిస్ వచ్చినటువంటి వ్యక్తులకు సైతం పింఛన్ ఇవ్వని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని లబ్ధిదారులు కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం లేదని అన్నారు. దోబీ ఘాట్ లో గతంలో ఇస్తున్న బీసీ కార్పొరేషన్ నుండి వాషింగ్ మిషన్లు ఐరన్ బాక్స్ లు సబ్సిడీ రుణాలు అందడం లేదని వారి బాధను సీపీఎం బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ధోబి ఘాట్ పక్కనే చెత్త ను నిల్వ చేయడం ద్వారా అక్కడ బట్టలు ఉతకడానికి ఇబ్బందికరంగా ఉందని దంపు చేయకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని దోబీ ఘాట్ ఆనుకొని కరెంటు సబ్ స్టేషన్ ఉండడం వల్ల ఆ తీగలు దోబీ ఘాట్ పై ఉండటం వల్ల ప్రమాదంగా ఉందని ఆ తీగలను ధోబిఘాట్ పట్టు పక్కకు మార్చాలని అక్కడ ఉన్నటువంటి వృత్తిదారులందరూ సమస్యను తెలియజేయడం జరిగింది. ఈనెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు తిరుపతి నగరంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలపై స్థానిక సచివాలయాల్లో అర్జీలు ఇవ్వడం 22 నుంచి 28 వరకు ఈ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్ సిపిఎం జిల్లా నేతలు టి సుబ్రహ్మణ్యం ఎస్ జయచంద్ర పి సాయి లక్ష్మి యన్ మాధవ్,రవి నగర నాయకులు ఎం నరేంద్ర పి బుజ్జి ఎం జయంతి పి రమేష్ ఆర్ మల్లికార్జునరావు రామకృష్ణ బాలాజీ ఎండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ లో పోలీసుల మహిళా దినోత్సవ ర్యాలీ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బద్వేల్ పట్టణంలో బద్వేల్ గోపవరం పోలీస్ శాఖలు, జడ్పీ పాఠశాల విద్యార్థినులు, ఆశా వర్కర్లు డ్వాక్రా సంఘాలు, మహిళలచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, అర్బన్ సిఐ రాజగోపాల్, రూరల్ సీఐ నాగభూషణం, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పాల్గొని మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని వారు అన్నారు. మహిళ సాధికారతే లక్ష్యంగా వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు.

## ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత ఆద్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ తమ ఆసుపత్రి ఇబ్బందికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తమ ఆసుపత్రిలో నిత్యం ఎందరో మహిళలకు చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు తమ సిబ్బంది సేవలు అందిస్తుంటారని తెలిపారు. ఈ రోజు తమ సిబ్బందితో కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిశోర్, ఆరోగ్య విస్తరణ అధికారి దస్తగిరి రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్? జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామం వద్ద

ఎస్?ఆర్?ఎస్?పీ కాల్వలో పడిన కారు ఘటనలో ముగ్గురు మృతి చెందారు

**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బార్య భర్త తమ ఇద్దరు పిల్లలతో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, భర్త మరణించగా, భార్య స్థానికుల సాయంతో బయటపడింది. బాధితులు ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లికి చెందిన కుటుంబంగా గుర్తించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మేచరాజుపల్లికి చెందిన సోమారపు ప్రవీణ్ తన భార్య కృష్ణవేణి, కుమార్తె చైత్ర సాయి, కుమారుడు ఆర్యవర్ధన్ సాయి, తో కలిసి హనుమకొండ నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యంలో డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్‌కు గుండెనొప్పి వచ్చింది. దీంతో చికిత్స కోసం తిరిగి వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా నొప్పి ఎక్కువైంది. ఈ క్రమంలోనే కారు అదుపు తప్పి ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది. స్థానికుల సాయంతో కృష్ణవేణి బయటపడింది. అప్పటికే కుమారుడు మృతి చెందగా, అతని మృతదేహాన్ని బయటకు తీశారు. కారుతో సహా ప్రవీణ్, చైత్ర సాయి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. నీటి ప్రవాహాన్ని తగ్గించిన పోలీసులు, గజఈతగాళ్ల సాయంతో కారుతో సహా కొట్టుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయిని గుర్తించారు. జేసీబీ సాయంతో కారును బయటకు తీసుకొచ్చారు. కారులో చిక్కుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయి మృతదేహాలను గుర్తించారు. భర్త, కుమార్తె, కుమారుడు మృతితో కృష్ణవేణి కన్నీటి పర్యంతమైంది.

## నూతన బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, మార్చి 08**



: నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ డిపో నందు నరసరావుపేట నుండి గుంటూరు వెళ్ళుటకు నూతనంగా నాన్ స్టాప్ బస్సును ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కొబ్బరికాయ కొట్టి పచ్చ జండా ఊపి బస్సును ప్రారంభించి బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్టీసీ డీమ్, ఆర్టీసీ సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నిరుపేదల ఆశాజ్యోతిఆపద్బాంధవుడుమెకానిక్ శీనన్నకు అభినందనలు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి జిల్లా పట్టణంలో నందమూరి తారక రామారావు అభిమాని అయిన మెకానిక్ శ్రీను ఎన్టీఆర్ డూప్ గా ఎన్నో పాత్రలు చేస్తూ తన నటనతో వనపర్తి సీనియర్ ఎన్టీఆర్ అభిమానుల ను ఉరుతలూగించేవాడు. తను సొంత ఖర్చులతో వనపర్తి పట్టణంలో సీనియర్ ఎన్టీఆర్ డ్యాన్స్ గ్రూప్ పేరు మీద ఎన్నో డ్యాన్స్ ప్రోగ్రాములు ఏర్పాటు చేసి వివిధ పాత్రలు పోషించే వారిని తన సొంత ఖర్చులతో వివిధ ప్రాంతాల నుండి పిలిపించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకొని తన ప్రోగ్రాంలో వివిధ పాత్రలలో పాల్గొనే విధంగా చూసేవారు తను కూడా తనకు ఇష్టమైన తను ఆరాధించే వ్యక్తి అయినా సీనియర్ ఎన్టీఆర్ పాత్ర పోషించేవారు. అతని పాత్రను చూడడానికి వనపర్తి జిల్లా పట్టణ ప్రజలు గంటల తరబడి ఎదురుచూసేవారు. ఈ డ్యాన్స్ ప్రోగ్రాములు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో వినోదం కలిగేది. తన సొంత ఖర్చులతో ఎన్నో ప్రోగ్రాంలు ఏర్పాటు చేయడం ద్వారా వనపర్తి జిల్లా ప్రజలు తన అభిమానులు మెకానిక్ శీను గారికి అభినందనలు తెలిపేవారు. అంతేకాకుండా తను నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి కులము, మతము భేదం లేకుండా ఆర్థిక సహాయాలు చేస్తూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకునేవారు. కరోనా కష్ట సమయంలో 22వ వార్డులోని, ఆ చుట్టుపక్కల ఉండే వారికి ఆయన చేసిన సేవలు చాలా ఉన్నాయి. కరోనా వచ్చినవారికి అన్ని తనై చూసుకునేవారు. కరోణ సమయంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిత్యం వారి మధ్యలో తిరుగుతూ 22వ వార్డు ప్రజలకు ఆ చుట్టుపక్కల వారికి ధైర్యంతో కూడిన మాటలు చెప్పుతూ వారిని పలకరిస్తూ ఉండేవారు, కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో నిత్యవసర సరుకులు, పండ్లు పలహారాలు పంచారు. కరోనా సమయంలో చనిపోయిన వారికి అన్ని తనై అంత్యక్రియలు నిర్వహించడమే కాక, కరుణతో చనిపోయిన వారి అంత్యక్రియలను తను దగ్గరుండి నిర్వహించడం జరిగింది. అతను ఏ పని చేసిన కుల మత భేదం లేకుండా చేస్తాడు. 22వార్డులోని, ఆ చుట్టూ పక్కల ప్రాంతంలోని ప్రజలు ఏ సమస్యను అతని దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరిస్తూ వారి మన్ననలను పొందుతున్నాడు.

# మహిళా సాధికారికతోనే దేశ ప్రగతి

**రాయచోటి, మార్చి 08:(ఉదయం ప్రతినిధి)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మహిళా సాధికారత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమైందని అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాయచోటి నగరంలోని నారాయణ ఫంక్షన్ హాల్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, జగన్మోహన్రాజు, జయచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యతల వల్లే ఆంధ్రప్రదేశ్లో మహిళా సాధికారత సాధ్యమైందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన డ్వాక్రా గ్రూపుల వల్ల ఎంతోమంది మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించగలిగారన్నారు. దీపం 2.0 కార్యక్రమం ద్వారా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇచ్చే పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం మే నెల నుండి తల్లికి వందనం కార్యక్రమం చేపడుతున్నట్టుగా తెలిపారు. బడ్జెట్ 2025 26 సంవత్సరానికి మహిళ సాధికారతకు పెద్దపీట వేస్తూ నాలుగువేలు ఎనిమిది వందల కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించారన్నారు. గతంలో స్పీకర్ గా పనిచేసిన ప్రతిభా భారతి కానివ్వండి ప్రస్తుతం హోం మంత్రిగా పనిచేస్తున్న వంగలపూడి అనిత ఇలాంటి ఎంతోమంది మహిళలను అగ్రస్థానం లో నిలబెట్టిన ఘనత చంద్రబాబు నాయుడు దక్కుతుందంని వివరించారు. అన్నమయ్య జిల్లాలో 25 వేల లావాదేవీలతో నాణ్యతతో కూడిన వస్తువులను విక్రయం చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్కు, జిల్లా యంత్రాంగానికి శుభాభినందనలు తెలిపారు. అమెజాన్ ఫ్లిప్కార్ట్ వంటి డిజిటల్ కామర్స్ ఉన్న ప్రస్తుత ప్రపంచంలో మహిళల ద్వారా ఉత్పత్తి అవుతున్న వస్తువులకు డిమాండ్ ఉందంటే అది అన్నమయ్య జిల్లా మహిళల ప్రత్యేకత. ఇటువంటి ఎన్నో ఘనతలు సాధించిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నందుకు ఎంతో గర్విస్తున్నట్లుగా పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతి జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నామన్నారు. మదనపల్లి కు చెందిన భవాని ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలందరూ ఆర్థిక, సామాజిక అభివృద్ధి పొందాలని సూచించారు. అన్నమయ్య జిల్లా జిడిపిలో 23వ ర్యాంకులో ఉన్నప్పటికీ అన్నమయ్య జిల్లాలోని మహిళలు డిజిటల్ కామర్స్ లో ఎంతో ముందు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళలు చేసిన ఉత్పత్తులను విక్రయం చేసి 25 లక్షల రూపాయల విలువతో 25 వేల లావాదేవీలు జరగడం ఇందుకు ఉదాహరణ అని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో లక్ష్యాధికారులుగా మారిన మహిళలను సత్కరించుకోవడం ఆనందదాయకమన్నారు. మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్ది వారి ద్వారా మరింత మందికి స్ఫూర్తినిచ్చి జిల్లా వ్యాప్తంగా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నేడు డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 635 ఎస్హెచ్జి గ్రూపు మహిళలకు దాదాపు 90 కోట్ల రుణాలను అందిస్తున్నామని, ఎస్సీ ఎస్ హెచ్ జి గ్రూపులకు పీఎం ఏజేఏవై పథకం కింద 46 మందికి 76 లక్షల రూపాయల రుణాలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న 109 మందితో కూడిన ఎస్హెచ్జి గ్రూపులకు 17 కోట్ల రూపాయల రుణాలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో 614 మంది మహిళలకు జాతీయ అప్రెంటిస్ శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభిస్తున్నామని ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు నైపుణ్య అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ కార్యక్రమం ద్వారా 87 మంది మహిళలకు 86 లక్షల రూపాయల రుణాలను అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పీఎం ఈజీపి కార్యక్రమంలో భాగంగా రెండు కోట్ల రూపాయల రుణాలను మహిళలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ మరియు ఉచితంగా టైలరింగ్ మిషన్లను అందిస్తున్నామన్నారు.

జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వ యంత్రాంగం ఎంతో కృషి చేస్తుందని అయినప్పటికీ అక్కడక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయని వీటిని సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూమహిళలు కేవలం కుటుంబ పోషణలోనే కాకుండా దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో పాటు పడుతున్నారని వారి భద్రత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం శక్తి మొబైల్ యాప్ ను ఈరోజు ప్రారంభించినట్లుగా పేర్కొన్నారు ఈ యాప్ ఉపయోగించుకుని మహిళలకు ఎటువంటి అభద్రత ఎదురైన కేవలం ఒక బటన్ నొక్కితే పోలీసులకు సమాచారం వెళుతుందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు టెక్నాలజీని అన్ని రంగాలలో ఉపయోగించడం అందరికీ తెలిసిందే. ఇందులో భాగంగానే డ్రోన్ల ను మహిళా భద్రత కోసం ఉపయోగించడం ప్రారంభించామన్నారు. అన్నమయ్య జిల్లాలో భరోసా కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లుగా తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలో సంక్షేమ హాస్టళ్లకు ఒక పోలీసును ఏర్పాటు చేస్తామని ఆ పోలీస్ కు ఎటువంటి సమాచారం అయినా తెలుపవచ్చని పేర్కొన్నారు. అతి త్వరలోనే మహిళలు తమ సమస్యలను తెలిపేందుకు డ్రాప్ బాక్స్ అన్ని సంస్థలలో ఏర్పాటు చేసే కార్యక్రమం మొదలు పెడతామని తెలిపారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి రోహిణి, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీప్తి, జిల్లా ఐసిడిఎస్ అధికారి రమాదేవి మాట్లాడుతూ 21వ శతాబ్దంలో మహిళలు అని రంగాలలో ఎంతో ప్రగతి సాధించారని, ఇంకా ఎంతో ప్రగతి సాధించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబంలో మహిళా సాధికారతకు తల్లి కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా పరిగణించే సంస్కృతి కుటుంబం నుంచే ప్రారంభం అవ్వాలని పేర్కొన్నారు. టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గారి వల్లనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధ్యమైందని, టిడిపి ప్రభుత్వం అన్ని రకాలుగా మహిళలకు చేయూతనిస్తోందని పేర్కొన్నారు. తంబళ్లపల్లి టిడిపి పార్టీ నాయకుడు జయ చంద్ర రెడ్డి మాట్లాడుతూఎన్టీ రామారావు, నారా చంద్రబాబు నాయుడు లు మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఎస్ హెచ్ జి గ్రూపులను ఏర్పాటు చేసి సమాజంలో మహిళలకు ఉన్నత స్థానాన్ని ఇవ్వడంలో నారా చంద్రబాబు నాయుడు పాత్ర ఎనలేనిదని కొనియాడారు. రాజంపేట టిడిపి పార్టీ నాయకుడు జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో హక్కు ఇచ్చే చట్టాన్ని ఎన్టీ రామారావు గారు తీసుకువచ్చి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారన్నారు. మదనపల్లి కు చెందిన భవాని మాట్లాడుతూఒకప్పుడు డ్రాప్ అవుట్ గా ఉన్న తనకు జిల్లా శ్రీ మరియు శిశు సంక్షేమ శాఖ వారు ఎంతో సహకారం అందించారని, తాను ప్రస్తుతం అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ గా పనిచేస్తున్నానని, తనను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖలకు చెందిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, లక్షాధికారులుగా మారిన మహిళలకు శాలువా మరియు మొమెంటులతో సత్కరించారు.

జిల్లా నాయకులను సత్కరిస్తున్న ఇన్చార్జి మంత్రి జనార్దన్ రెడ్డి

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి: సీఎం చంద్రబాబు

**అమరావతి, ఉదయం న్యూస్**




ప్రభుత్వం నుంచి మహిళలకు మరింత ప్రోత్సాహకాలు
సంపాదనలో మగవారికంటే మహిళలే మెరుగ్గా రాణిస్తున్నారన్న చంద్రబాబు
ఏఐలోనూ మహిళలు రాణించాలని ఆకాంక్ష

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ఇందుకోసం ఎన్డీయే ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఎలీప్, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఏపీ, ఆధ్వర్యంలో విజయవాడలో శు క్రవారం రాత్రి జరిగిన న్యూ జనరేషన్ టెక్డ్ ఫర్ సస్టైనబుల్ ఎంటర్ప్రైజెస్ అంతర్జాతీయ సదస్సులో ఆయన మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

అనకాపల్లి జిల్లా కోడూరులో ఎలీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న హరిత పారిశ్రామిక పార్క్కు సంబంధించిన శిలాఫలకాన్ని ఇదే వేదిక పక్కన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ప్రస్తుతం మహిళలు సంపాదనలో పురుషుల కంటే మెరుగ్గా రాణిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. శ్రామిక శక్తిలో మహిళలు లేకుండా పురోగతి అసాధ్యమని వివరించారు. ప్రపంచ దేశాల్లో కెల్లా భారతదేశంలో మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందని అన్నారు. 30 ఏళ్ల క్రితం వంటింటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.

ఇన్నోవేషన్ హబ్ల ద్వారా మద్దతు:

రాష్ట్రంలో వ్యాపారం ప్రారంభించాలనుకున్న ఏ మహిళకైనా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నిర్మాణాత్మకమైన మద్దతును అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మహిళలను అన్ని రకాలుగా ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని వివరించారు. ఈ విషయం తాను ఇప్పుడు మాట్లాడటం కాదు రాబోయే రోజుల్లో ఫలితాలను కూడా చూపిస్తానని తెలిపారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుని మహిళలను ప్రోత్సహించి అద్భుతాలను సృష్టిస్తామని అన్నారు.

ఏఐలోనూ మహిళలు రాణించాలి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మహిళ కూడా ఏఐలో రాణించాలని, భవిష్యత్ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దేనని అన్నారు. మీరు ఆఫీసులో పని చేసి ఇంటికి వెళ్లేముందు ప్రోగ్రామ్ చేసుకుని ఇంటికి చేరుకునే సమయానికి ఆహారాన్ని సిద్ధంగా ఉంచుకోవచ్చు. నూతన ఆవిష్కరణలే మన జీవితాలను మార్చుతాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రకారం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలన్న ఉద్దేశంతో విజన్‌ను రూపొందించాం. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా ప్రపంచంలోనే నెంబర్ 1గా నిలిపి 15 శాతం వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

డిజిటల్ అక్షరాస్యత అవసరం:

నిరంతర అభ్యాసం ప్రతి ఒక్కరికీ అవసరం. అభ్యాసం అనేది జీవితాంతం కొనసాగే ప్రక్రియ, తద్వారా అపారమైన జ్ఞానాన్ని పొందగలం. ప్రపంచం వేగంగా మారుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను పెంచుకోవాలి. డిజిటల్ టెక్నాలజీ ప్రయోజనాలను పొందాలంటే డిజిటల్ అక్షరాస్యత తప్పకుండా అవసరం. పౌరులు టెక్నాలజీతో పాటు సెల్‌ఫోన్‌లను కూడా విరివిగా వినియోగించాలి. ప్రస్తుత కాలంలో భార్య లేకుండా భర్త, భర్త లేకుండా భార్య జీవించగలుగుతున్నారు కానీ సెల్‌ఫోన్ లేకుండా ఏ ఒక్కరూ ఉండలేకపోతున్నారు.

మహిళలు పని, గృహ బాధ్యతలను సమర్థవంతంగా సమతుల్యం చేసుకోవడానికి వీలుగా రాష్ట్రంలో వర్క్ ఫ్రం హోం విధానాన్ని తీసుకురాబోతున్నాం. మహిళలు నూతన ఆవిష్కరణలను తీసుకురావాలి. మహిళా సాధికారతకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది. మహిళా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి. అవకాశాలను అంచనా వేసుకుని, రాష్ట్ర పురోగతికి సమష్టిగా పనిచేయాలి. రాష్ట్ర అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దాం. కార్యాచరణ, ఆవిష్కరణల ద్వారా ఏపీని ఎంట్రప్రెన్యూర్‌లకు కేంద్రంగా మార్చేందుకు కృషి చేసి రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు అందరం పనిచేద్దాం" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

ఎలీప్ ప్రెసిడెంట్ రమాదేవి మాట్లాడుతూ. మహిళా పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు గాడ్ ఫాదర్ అని కొనియాడారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులను విరిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**వామపక్ష పార్టీలు, రైతు సంఘం నాయకులు డిమాండ్**

**ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా**



తిరుపతి రూరల్ మండలం ఓటేరు చెరువు ను మూడు రోజుల క్రితం భూ కబ్జాదారులు జెసిబి లు టిప్పర్ల పెట్టి మట్టి తో పూడ్చి వేసిన వారిపై చర్యలు తీసుకోలేదని వామపక్ష పార్టీ నాయకులు ,రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.శనివారం వామపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఓటేరు చెరువులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి లు పి మురళి ,వంధవాసి నాగరాజు, రైతు సంఘం నాయకులు గోపాల్ రెడ్డి, ఆర్ పి ఐ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ భూకబ్జాదారులు ఓటేరు చెరువును పూడ్చి వేయడంతో వామపక్ష పార్టీ నాయకులు ఆందోళన చేయగా రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డులు నాటిన బోర్డులను కూడా విరిచేసి అర్ధరాత్రిలో మరల మట్టి తోలడానికి ప్రయత్నం చేశారని ఆగ్రహించారు. భూ కబ్జాదారుల పట్ల రెవెన్యూ అధికారులు ,కలెక్టర్ గారు ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని దీని వెనక ఎవరు ప్రయోజనం ఉన్నదని ప్రశ్నించారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్.సి.వి నాయుడు ప్రత్యక్షంగా ప్రెస్ మీట్ పెట్టి మా భూములలో మేము మట్టి తోలామని చెప్పిన వారిపై ఇంతవరకు ఎలాంటి కేసులు నమోదు చేయలేదని అన్నారు. ప్రత్యక్షంగా అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఓటేరు చెరువును కాపాడాలని కోరిన రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రతిరోజు విచ్చలవిడిగా భూకబ్జాదారులు రాత్రి సమయంలో మట్టి తోలి పూడుస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోను, ప్రభుత్వం ఏర్పాట్లు చేసిన బోర్డులు విరిసిన కూడా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని వాపోయారు. ఓటేరు చెరువును కలెక్టర్ గారు పరిరక్షించకపోతే ప్రజలందరినీ చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాల ద్వారా చెరువును కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య, రాధాకృష్ణ, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, నగర కార్యవర్గ సభ్యులు పద్మనాభరెడ్డి, ఎండి రవి, గోవిందస్వామి, శ్రీరాములు, కృష్ణ, అల్లా బాషా, మునీశ్వర్, నాగరాజు, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృది జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్ ఐపీఎస్

**పోలీసుశాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం .**

**వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**అన్ని రంగాల్లోనూ అతివలదే పోటీ , వారికి ఎవరు రారు సాటి:**

**వనపర్తి మార్చి-08ఉదయం న్యూస్ ప్రతినిది**



: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ లిరావుల గిరిధర్ ఐపిఎస్ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎస్పీ మహిళ పోలీసుఅధికారులకు మరియు సిబ్బందికి ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మహిళా పోలీసు అధికారులు , సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలు పలురంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మహిళలు ఏదో ఒక్క రంగంలో అని కాకుండా, విద్య, వైద్య ,పారిశ్రామిక, అంతరిక్ష ఇలా అన్ని రంగాల్లో రాణించడం హర్షనీయమని అన్నారు. మహిళలు బయటకు రానికాలంలో రుద్రమదేవి లాంటి వారు రాజ్యాలను పాలించారని, సరోజని దేవి లాంటి వారు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, మహిళలకు రాజకీయాలు అంటే తెలియని కాలంలో ఇందిరాగాంధీ దేశాన్ని పాలించారని అన్ని రంగాల్లోనూ మహిళలదే పోటీ అని, వారికి ఎవరు సాటి రారని కీర్తించారు. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ, ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో, విధుల్లో వారితో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయం అని తెలిపారు. పురుషుల కన్నా మహిళకే పట్టుదల ఎక్కువ అని, కృషితో ఉద్యోగాలలో మరియు ఇతర రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతంగా ఆలోచించిన మహిళ తన కుటుంబాన్ని ఉన్నత స్థాయికి చేర్చే సత్తా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలీస్ శాఖలోశాంతి భద్రతల విషయంలో ఎస్పై నుండి హోమ్ గార్డ్ అధికారి వరకు మహిళ అధికారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.మహిళా సాధికారత తోటే అభివృద్ధి సాధ్యం అని, ప్రతి ఒక్క మహిళ కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ

**లక్షల్లో డబ్బు బంగారం స్వాహా చేసిన నిందితుడి అరెస్టు..?**

**హన్మకొండ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ అలాగే నిట్ లాంటి కళాశాలలో సీటు ఇప్పిస్తున్నాను అంటూ బాధితుల నుండి లక్షల్లో డబ్బుతో పాటు బంగారు ఆభరణాలను స్వాహా చేసిన మోసగాడిని హన్మకొండ పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు సుమారు ఐదు లక్షల పదివేల రూపాయల విలువ గల గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 2లక్షల 68 వేల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లను, ఐడిఎఫ్సి డెబిట్ కార్డు ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లా, వీరపునాయునిపల్లి మండలం, ఇందుకూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన నిందితుడు కొమ్మ వివేకానంద రెడ్డి ఆలియాస్ కిషోర్ రెడ్డి, కొద్ది కాలం ప్రవైయిట్ టీచర్‌గా పనిచేస్తూ వచ్చిన జీతం డబ్బు తన జల్సాలకు ఖర్చు కావడంతో తన తోటి ఉపాధ్యాయులతో స్నేహంగా మంచివాడిగా నటిస్తూనే వారి వద్ద త్వరలోనే తిరిగి ఇస్తానని డబ్బులు, బంగారు నగలను తీసుకొని వారికి తిరిగి ఇవ్వకుండా సహోద్యోగులను మోసం చేసిన సంఘటనలో నిందితుడుపై ఆంధ్రప్రదేశ్‌లో మూడు కేసులు నమోదు కావడంతో నిందితుడు రెండు నెలలు జైలు జీవితం గడిపిన అనంతరం నిందితుడు తన మకాంను హన్మకొండకు మార్చుకున్నాడు. ఇక్కడ నిందితుడు కొత్త పేరుతో ఓ ప్రవైయిట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తూనే మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్నాక కొద్ది రోజుల అనంతరం నిందితుడు అందులో పనిచేసే మరో మహిళా ఉపాధ్యాయు రాలిని పరిచయం చేసుకొన్నాడు. తనకు వరంగల్ ఎన్.ఐ.టి లో పరిచయస్తులు వున్నారని ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని సదరు మహిళా ఉపాధ్యాయు రాలిని నమ్మించి ఆమెవద్ద ఎనిమిది లక్షల రూపాయలతో పాటు ఆమె కొడుకు ఎన్.ఐ.టిలో సీటు ఇప్పిస్తానని 60గ్రాముల బంగారు ఆభరణాలు తీసుకుని అక్కడి మకాం మార్చాడు. ఇదే రీతిలో నిందితుడు పేరు మార్చుకొని మరో ముగ్గురు బాధితుల నుండి ఇదే తరహాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసానికి పాల్పడినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసారు. నిందితుడు మోసంతో దోచుకున్న సోమ్ముతో జల్సాలు చేయడంతో పాటు, ఇంటి గృహోపరకరణాలు, బంగారు ఆభరణాలు చేయించుకున్నాడు. తాను నివాసం వుంటున్న కిరాయి ఇంటినుండి సామాను తరలిస్తుండుగా పోలీసులు నిందితుడి పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ పోలీస్ మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని ఏసిపి అభినందించారు. అదే విదంగా ప్రైవేట్ పాఠశాల యాజమానులను ఉద్దేశించి కొత్తగా జాయిన్ అయ్యే టీచర్ల యొక్క పూర్తి వివరాలు మరియు వారు ఎక్కడ పని చేసి వచ్చారో, వారి పై ఏమైనా కేసులు ఉన్నాయో విచారించిన తర్వాతనే స్కూల్ లో జాయిన్ చేసుకోగలరని ఏసీపీ విజ్ఞప్తి చేసారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో సహించేది లేదు

నంద్యాల :ఉదయం న్యూస్,

రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితే సహించేది లేదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్ హెచ్చరించారు. శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని బంజారా సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వాల్మీకులను ఎస్టీ జాబితాల చేర్చాలని చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఈ అంశంపై వాల్మీకులకు మద్దతు తెలుపుతూ ఢిల్లీలో కేంద్రమంత్రి అమీషాకు వినతిపత్రం ఇవ్వడం గిరిజనులకు అన్యాయం చేయడమేనని మండిపడ్డారు. రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి పాటుపడకుండా ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వాల్మీకులకు మద్దతుగా గత వైసీపీ ప్రభుత్వం జీవో 52 ను ప్రవేశపెట్టి ప్రవేశ పెట్టడంతో దాని రద్దుకై రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు పోరాటాలు చేసి ఆ జీవోను రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు.



ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రామచంద్రుడు. ఏఐబిఎస్ రాష్ట్ర నాయకులు బీలావత్ శంకర్ నాయక్. దుమావత్ స్వామి నాయక్. విక్రమ్ సింహ నాయక్. జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్. నాసరి సుంకన్న. జిపిఎస్ కార్యదర్శి . రవి నాయక్. డి జి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ నాయక్. లాయర్ అశోక్ నాయక్. నాగార్జున. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు

నంద్యాల, మార్చి 08:- :ఉదయం న్యూస్,



మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. శనివారం నంద్యాల పట్టణంలోని కేఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, అన్ని సంఘాల మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతి చెందాలని, స్వయం శక్తితో ఎదగాలని, సాధికారత దిశగా అడుగులు వేయాలని, సమాజాన్ని ముందుండి నడిపించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. 20వ శతాబ్ద ప్రధమార్ధంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, వేతనాలు, ఓటు తదితర అంశాలపై ప్రపంచ పోరాటాల నేపథ్యంలోనే భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహిళలు సాధించిన విజయాలపై ఉత్సవాలు చేసుకోవడమే కాకుండ ప్రతి ఆడబిడ్డకి మంచి చదువు, గౌరవము, సమ అవకాశం, భద్రత, గౌరవప్రదమైన జీవితం ఐదు అంశాలపై చర్చించుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడాలన్నారు. మహిళ అంటే ఓర్పు, సహనం, శక్తి, నిబద్ధత, సామర్థ్యం, అంకితభావం, ఆత్మాభిమానం, ప్రేమ, బాధ్యత ఇవన్నీ కలగలిపిన అందమైన వ్యక్తిత్వం గల మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఉత్తేజ పరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి అన్ని రంగాల్లో మహిళా సాధికారతకు పట్టంకడుతోందన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త వచ్చి దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ కింద 6880 మహిళా సంఘాల సభ్యులకు 74.93 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ సర్వీస్ ద్వారా 2455 మంది మహిళలు స్వయం ఆధారిత ఉపాధి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ కింద 37 మంది మహిళలకు గ్రౌండింగ్ యూనిట్లు, పీఎంఎజెఎవై క్రింద 69 మహిళలకు ఉత్పత్తి యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా 6100 మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ట్రయాంగిల్ సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా 389 మంది మహిళలకు సర్వీసులు, 510 మంది మహిళలకు జీవనోపాధి యూనిట్లు మంజూరు చేశామన్నారు. అలాగే నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం ద్వారా 2069 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 68 మంది మహిళలు, పీఎంఈజిపి పథకం కింద 5 మంది మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 315 కుట్టుమిషన్లను, చదువుకొని ఖాళీగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కోసం 929 మందికి ఉపాధి పనులు కల్పించామని కలెక్టర్ వివరించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం గమనం సృష్టే లేదన్నారు. అలాంటి గొప్ప మానవత్వం ఉన్న స్త్రీ మూర్తిని స్మరించుకుంటూ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. కుటుంబం కోసం ప్రేమను పంచుతూ కష్టాలను అధిగమిస్తూ కుటుంబంతో పాటు అన్ని రంగాలలో ముందడుగు వేసేది మహిళేనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి వారికి చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలలో దేవతలు ఉంటారన్న విషయాన్ని ఎంపీ వివరించారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసిన దేశం మన భారతదేశమన్నారు. పురుషులతో సమానంగా ఉండాలని అన్నింటిలో సమానత్వ అవకాశాలు చట్టాలు కల్పించాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించి ఆడపిల్లలను ఆడ పులిగా పెంచాలని ఎంపీ కోరారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా సంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశాలలను కలెక్టర్ ఎంపీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# 'చంద్రబాబు' రిటైర్మెంట్‌పై కీలకవ్యాఖ్యలు...!

:ఉదయం న్యూస్,

ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' ఈరోజు తన రిటైర్మెంట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ తీరాన తన తోడల్లుడు 'దగ్గుబాటి వెంకటేశ్వరరావు' రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ 'వెంకటేశ్వరరావు' రాజకీయాల నుంచి రిటైర్ అయి..ప్రశాంతంగా ఉంటున్నారని, తనకు అటువంటి పరిస్థితి వస్తుందని, దానికి తాను సిద్ధమవుతున్నానన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సందర్భోచితమే. అయితే..దీనిపై రాజకీయవర్గాలు ఆరా తీస్తున్నాయి. తాను రిటైర్ అయితే..తరువాత జీవితాన్ని ఎలా గడపాలో..ఇప్పటి నుంచో..ప్రణాళిక సిద్ధం చేసుకుంటానని నర్మగర్భంగా చెప్పడం..ఊహాగానాలకు తావిస్తోంది. 75ఏళ్ల 'చంద్రబాబు' ఇప్పటికీ ఆరోగ్యంగా, ఫిట్‌గానే ఉన్నారు. అయితే..ఆయన మరెన్నో రోజులు రాజకీయాల్లో ఉండరని గత కొన్నాళ్లుగా ప్రచారం సాగుతోంది. ఆయన తన తనయుడు 'లోకేష్'కు పగ్గాలు అందిస్తారని, వచ్చే ఏడాది కానీ, రాబోయే ఏడాది కానీ 'లోకేష్'ను 'సిఎం'చేస్తారని రాజకీయవర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఎందుకంటే..ఇప్పుడు పరిపాలన చేస్తోంది కేవలం 'తెలుగుదేశం ' ప్రభుత్వం కాదు. దీనిలో 'జనసేన' 'బిజెపి'లోకూడా భాగస్వాములుగా ఉన్నాయి. ఎన్నికల ముందే వీరంతా కూటమిగా ఏర్పడి పొత్తులు ఏర్పాటు చేసుకుని ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ కూటమిలో కీలకమైన 'జనసేన' 'చంద్రబాబు' రిటైర్ అయితే..తమ అధినేత 'పవన్‌కళ్యాణ్'ను సిఎం చేయాలని పట్టుపడుతోంది. ఇటీవల కాలంలో..'లోకేష్'ను 'డిప్యూటీ సిఎం చేయాలని కొందరు 'టిడిపి' నేతలు బహిరంగంగా వ్యాఖ్యానించడంతో..'జనసేన' శ్రేణులు తీవ్రంగా స్పందించాయి. 'లోకేష్'ను 'డిప్యూటీ సిఎం చేస్తే తమనేతను 'ముఖ్యమంత్రి'ని చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో..ఇరు పార్టీల మధ్య తీవ్రంగా మాటల వాదనలు సాగాయి. దీంతో 'చంద్రబాబు' జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

**పవన్ ఒప్పుకుంటారా..?**

ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు 'చంద్రబాబు' రిటైర్ అయితే..'లోకేష్' సాఫీగా ముఖ్యమంత్రి కాలేరు. ఆయన ముఖ్యమంత్రి కావాలంటే 'పవన్', 'బిజెపి' పెద్దలు ఒప్పుకుంటేనే సాధ్యమవుతుంది. అయితే...వీళ్లు దానికి ఒప్పుకునే పరిస్థితి లేదు. 'ఎన్‌డిఏ' ప్రభుత్వం మరో 15ఏళ్లు అధికారంలో ఉంటుందని, అప్పటి వరకూ తమ ముఖ్యమంత్రి 'చంద్రబాబే'నని ఇటీవల 'అసెంబ్లీ'లో 'పవన్' ప్రకటించారు. అంటే మరో పదిహేను సంవత్సరాలు 'చంద్రబాబు' ముఖ్యమంత్రిగా ఉంటే తనకు ఓకే..ఒక వేళ ఆయన కాకపోతే..తాను ఆ పదవిలో ఉండాలని 'పవన్' నర్మగర్భంగా చెప్పినట్లైంది. ఇప్పటికే ఆయన ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళుతున్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విషయాల్లో ఆయన దూరంగా ఉంటున్నారు. అదే మంచి పేరు వచ్చే విషయాల్లో ఆయన ముందుంటున్నారు. కొన్నింటికి ఆయన బాధ్యత తీసుకుంటూ..మరి కొన్ని విషయాల్లో తనకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. మరోవైపు 'బిజెపి' 'చంద్రబాబు' తరువాత ఏమి చేయాలో..అనేదానిపై ఇప్పటికే ప్లాన్ వేసుకున్నదనే ప్రచారం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో 'చంద్రబాబు' రిటైర్ అయితే..అంత సాఫీగా 'లోకేష్'కు ముఖ్యమంత్రి పదవి వచ్చే పరిస్థితి లేదు. వాస్తవానికి 'పవన్ పార్టీ' 'బిజెపి'ల మద్దతు లేకుండానే 'టిడిపి' ముఖ్యమంత్రిని ఎంపిక చేసుకోగలదు. ఇప్పుడు కనుక 'చంద్రబాబు' రిటైర్ అయి 'లోకేష్'ను సిఎం చేయాలనుకుంటే..వెంటనే చేసుకోవచ్చు. కానీ..కూటమి నిలువునా చీలిపోతుంది. కూటమి చీలితే..ఆ దెబ్బ వచ్చే ఎన్నికల్లో 'టిడిపి'పై భారీగా ఉంటుంది. 'లోకేష్'ను 'చంద్రబాబు' సిఎం చేస్తే కీలకమైన 'కాపు' ఓట్లు ఈసారి 'టిడిపి'కి పడవు. తమ నేతను మోసం చేశారనే భావన వారిలో ఉంటుంది. మొన్నటి ఎన్నికల సందర్భంలోనే వారు సిఎం పదవిపై పలు డిమాండ్లు చేశారు. సిఎం పదవిని 'చంద్రబాబు'

సగం రోజులు 'పవన్' సగం రోజులు పంచుకోవాలని డిమాండ్ చేశారు. అలా అయితే..పొత్తు పెట్టుకోవాలని ఆ వర్గం డిమాండ్ చేసింది. అయితే..'జగన్'ను ఓడిరచడం ముఖ్యమని..ముందు అది చేద్దామని 'పవన్' వారికి నచ్చచెప్పి 'టిడిపి'తో పొత్తు కుదుర్చుకున్నారు. ఇటువంటి పరిస్థితులున్నప్పుడు 'చంద్రబాబు' రిటైర్ అయితే..అంత సులువుగా 'లోకేష్'కు ముఖ్యమంత్రి పదవి దక్కదు. అయితే..ఇవన్నీ ఊహాగానాలే అని, 'చంద్రబాబు' ఇప్పట్లో రిటైర్ కారని, 2029 ఎన్నికల తరువాతే...ఆయన రిటైర్ అవుతారని, అప్పటి వరకూ..ఏమీ జరగదని కొందరు 'టిడిపి' నేతలు అంటున్నారు.


# కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం

**స్వయం సహాయక సంఘాల మహిళలు కోటీశ్వరులు కావాలి**

**బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళలు బాధ్యత తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, మార్చి 08::ఉదయం న్యూస్,



కుటుంబంలో, సమాజంలో మహిళ పాత్ర విశిష్టం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎమ్ఆర్సీ కన్వెన్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా పండుగలా జరుపుకోవడం సాధించడమే మహిళలు సాధించిన గొప్ప గెలుపుగా అభివర్ణించారు..మహిళల పట్ల లింగ వివక్ష, ఓటు హక్కు, చదువుకునే అవకాశం లేని పరిస్థితులను అధిగమించి నేడు ఈ స్థానానికి ఎదగడం అంటే ఇదంతా మహిళలు ప్రపంచ వ్యాప్తంగా చేసిన పోరాటమేనని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో, జిల్లాలో పొదుపు ఉద్యమం వల్ల మహిళల్లో చైతన్యం వెల్లివిరిసిందని కలెక్టర్ పేర్కొన్నారు..నేడు పొదుపు సంఘాల వద్ద ఉన్న డిపాజిట్ లు కలిపితే ఒక బ్యాంక్ సరిపోదని కలెక్టర్ ప్రశంసించారు. ప్రత్యేకంగా కర్నూలు జిల్లా లో పొదుపు ఉద్యమాన్ని చారిత్రక అంశంగా అభివర్ణిస్తూ, జిల్లాలో పొదుపు మహిళలు అద్భుత విజయాలు సాధించారని, వారు సాధించిన విజయాలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయని కలెక్టర్ పేర్కొన్నారు..సమాజంలోనే కాదు కుటుంబంలో కూడా మహిళ పాత్ర చాలా విశిష్టమైనదని కలెక్టర్ తెలిపారు.. పిల్లల్ని పెంచడం, విద్యాబుద్ధులు నేర్పించడం, వారిని ప్రయోజకులుగా చేయడంలో తండ్రి బాధ్యత కంటే తల్లి బాధ్యత ఎక్కువని కలెక్టర్ ప్రశంసించారు.

జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టే బాధ్యతలో మహిళలు తగిన సహకారం అందించాలని కలెక్టర్ కోరారు..జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటి వల్ల ఎన్నో అనర్ధాలు కలుగుతాయని కలెక్టర్ తెలుపుతూ, మీ గ్రామాలలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే ఐసిడిఎస్ పిడి కి సమాచారం ఇచ్చే విధంగా బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ మహిళలకు తెలిపారు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా మహిళలకు చేయూత అందించడం జరుగుతోందన్నారు..ఇందులో భాగంగా సెర్ప్ నుండి బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ. 100 కోట్లు, మెప్మా నుండి రూ.34 కోట్లు అందించడం జరుగుతోందని, నిన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఎమ్ఎస్ఎంఈ ప్రోగ్రాం కింద రూ. 55 కోట్ల రుణాలను అందించడం జరిగిందన్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలు గతంలో లక్షాధికారి కావాలన్న లక్ష్యంతో పని చేసే వారని, ఇప్పుడు ఆ లక్ష్యం కోటీశ్వరురాలు గా ఎదిగేలా ఉండాలన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయని, అయితే వీటికి తగిన మార్కెటింగ్ లేదన్నది తన అభిప్రాయం అన్నారు.. ఇందుకు సంబంధించి %బాచీణజ (శీజూవఅ అవ్‌షశీతీని టశీతీ ఎఱఅస్త్రఱఖ్రీ ఏశీఎ- ఎవతీఏవ%)ప్లాట్ ఫాం ను వినియోగించుకుని స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఫోటో లేదా వీడియో తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసినట్లయితే ఉత్పత్తుల ఆర్డర్లను ఎక్కువగా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.. దీనికి సంబంధించి ఫ్లిప్కార్ట్ తో కూడా ప్రభుత్వం టై అప్ అవుతోందని, %బాచీణజ% లో వెంటనే స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎన్రోల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు...తద్వారా భవిష్యత్తు లో ఉత్పత్తులకు మార్కెటింగ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.. ఈరోజు %బాచీణజ% కింద దాదాపుగా 6000 మందిని ఎన్రోల్ చేయడం జరిగిందన్నారు.. ఎంఎస్ఎమ్ఈ ల కింద మహిళలకు ఈరోజు దాదాపు రూ. 13.27 కోట్ల రుణాలు, ర్యాపిడో ప్రోగ్రాం కింద ఎలెక్ట్రిక్ స్కూటీ లను 25 మంది సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా బీసీ కార్పొరేషన్ నుండి 50 మందికి ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తున్నామన్నారు...ఈ అవకాశాలను అన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు... కుట్టు శిక్షణ కార్యక్రమం పూర్తిచేసుకున్న వారికి కర్నూలు ఎంపీ గారు ఎంపీ ల్యాడ్ కింద 60 కుట్టు మెషీన్ లను అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు..రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వ సహాయంతో కాన్ఫేడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యర్స్, ఆంధ్రప్రదేశ్ చాప్టర్ నుండి డివిజన్ కి 200 మంది చొప్పున 600 మందికి మిల్లెట్ బేకింగ్ మీద శిక్షణను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు.. మహిళలందరూ ఈ అవకాశాలను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుని ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు..

కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని మహిళలు, అటు పుట్టినింటిలోనూ, ఇటు మెట్టినింటి లోనూ బరువు బాధ్యతలు మోస్తూ అమోఘమైన పాత్ర పోషిస్తారన్నారు. ప్రతి మగవాడి వెనుక ఒక మహిళ ఉంటుందనేది ఒక నగ్న సత్యం అన్నారు. ఇందుకు తానే ఒక సాక్ష్యం అని, తన భాగస్వామి సహకారంతోనే చిరుద్యోగి స్థాయి నుంచి ఎంపీ స్థాయికి చేరుకున్నానని ఎంపీ తెలిపారు.. జిల్లా లో పరిపాలనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డిఆర్ఓ, పోలీస్, తదితర డిపార్ట్మెంట్ లలో మహిళలు ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు.. రానున్న రోజుల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు వస్తే మహిళల పాత్ర చాలా అమోఘంగా ఉంటుందన్నారు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల పక్షపాతి అని, మహిళల కొరకు డ్వాక్రా సంఘాలను కూడా స్థాపించి, మహిళల్లో చైతన్యం తెచ్చారన్నారు.. పొదుపు చేసుకుంటూ వ్యాపారాలు చేస్తూ మహిళలు లక్షాధికారులయ్యారని, ఇప్పుడు కోటీశ్వరులు అవుతామనే లక్ష్యంతో వారు ఉన్నారని, ఇది ముఖ్యమంత్రి వల్లనే సాధ్యమయిందని ఎంపీ తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళల పట్ల చిత్తశుద్ధితో వుందన్నారు.. ఎన్నడూ లేని విధంగా, జిల్లాలో %మీవీజు% క్రింద, బిసి వెల్ఫేర్ , ఎస్సీ వెల్ఫేర్ తదితర శాఖల ద్వారా మహిళలకు రూ.150 కోట్లతో చేయూత అందించడం జరుగుతోందన్నారు. మహిళలందరూ చైతన్యవంతులై, తమ పిల్లలను కూడా బాగా చదివించి కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు..

ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తున్నారని, కుటుంబ బాధ్యతల్లో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తారన్నారు.. పొదుపు మహిళలు రుణాలను పొంది ఆర్థికాభివృద్ధి సాధించారని, బ్యాంకులు కూడా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఇలాగే ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసి సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కోరారు..

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1917 లో రష్యన్ రెవల్యూషన్స్ సందర్భంగా మహిళా హక్కుల కోసం పోరాడుతున్న నేపథ్యంలో మార్చి 8 వ తారీకును గుర్తు చేసుకుంటూ 1922 లో మార్చి 08 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల హక్కులు, అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మహిళల కోసం దీపం 2 పథకంతో పాటు, వివిధ పథకాల ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతోందని తెలిపారు.. వీటిని సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలని జేసీ కోరారు..

డిప్యూటీ మేయర్ రేణుకా శిద్దారెడ్డి మాట్లాడుతూ మగ పిల్లలకు చిన్నతనం నుండి బాలికల పట్ల నడుచుకునే విధానం పై అవగాహన కల్పించాలని సూచించారు.. మహిళలు చాలా సామర్థ్యం కలిగిన వారని, మహిళలు తమ వంతు పాత్ర పోషిస్తున్న క్రమంలో ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# నంద్యాల జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




నంద్యాల :ఉదయం న్యూస్,

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ రేంజ్ డిఐజి శ్రీ కోయ. ప్రవీణ్ IPS గారు, నంద్యాల ఇంచార్జి ఎస్పి శ్రీ విక్రాంత్ పాటిల్ IPS గారి ఆదేశాలమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీయుగంధర్ బాబు గారి సూచనలతో జిల్లా పట్టణ కేంద్రంలోని రాజారెడ్డి కన్వెన్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల సబ్ డివిజన్ SDPO అడిషనల్ ఎస్పీ శ్రీ మంద జావళి ఆల్ఫోన్స్ IPS గారు, జిల్లా సాయుధబలగాల అడిషనల్ ఎస్పీ శ్రీ .చంద్రబాబు గారు, ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ అధికారి సునీత గారు, నిర్మల జయరాం గారు హాజరై ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గత వారం రోజులుగా వివిధ పాఠశాలల్లో మహిళ సాధికారిక గురించి వ్యాసరచన ,వక్తృత్వ, చిత్రలేఖనం మొదలగు పోటీలలో మొదటి,రెండవ,తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థినులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... అందరికీ అంతర్జాతీయ "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేశారు. స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని మన పురాణాలు చెబుతున్నాయి. ప్రస్తుత సమాజంలో మహిళలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో సత్తా చాటుతున్నారని, పురుషులతో సమానంగా స్త్రీలు కూడా విద్య, ఉద్యోగం, రాజకీయ, ఆర్థిక ,సామాజిక రంగాలలో రాణించాలని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న మహిళలు అటు కుటుంబాన్ని ఇటు ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేస్తూ జీవితంలో రాణించడం అనేది చాలా గొప్ప విషయమని అందుకు ఇక్కడున్న మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. కుటుంబ ఆర్థిక బారాన్ని సైతం స్త్రీ శక్తి మోస్తుందని, స్త్రీలు ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషులతో తామేమీ తీసిపోమని చాటిచెబుతూ, ఎన్నెన్నో అధ్భుతాలు సాధించడం స్త్రీ శక్తికి ఇది గర్వకారణం. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కుటుంబం పట్ల అత్యంత శ్రద్ధగా బాధ్యతగా మెలిగేది స్త్రీయే అని అన్నారు. భారతదేశంలో ముఖ్యమైన ఉన్నత పదవులలో మహిళలు ఉన్నారని ఇది స్త్రీ శక్తికి నిదర్శనం అని తెలియజేశారు. సమాజంలో ఆడవాళ్లకు రక్షణ కల్పించడానికి మనం ఎల్లప్పుడూ ముందుండాలని ఒక మహిళ ధైర్యంగా తమ రక్షణ కొరకు పోలీస్ స్టేషన్ కు వచ్చి కంప్లైంట్ ఇచ్చే విధంగా సమాజంలో మార్పు తీసుకొని రావాలని తెలియజేశారు. ప్రతి స్టేషన్ లో నిర్వహిస్తున్న ఉమన్ హెల్ప్ డేస్కులను ఎలాంటి ఆటంకం లేకుండా నిర్విరామంగా కొనసాగించాలని తెలియజేశారు. ఇక్కడ ఈ సమయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడానికి నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది చేసిన కృషిని అభినందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ శ్రీ మంద.జావళి ఆల్ఫోన్స్ IPS గారు, జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ శ్రీ %+%.చంద్రబాబు గారితో పాటు ఇన్స్పెక్టర్లు జయరాములు, రమేష్ కుమార్, కంబగిరి రాముడు మోహన్ రెడ్డి ,సూర్య మౌళి, సుధాకర్ రెడ్డి ,ఇస్మాయిల్ ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయం, నంద్యాల

# ఆదాయ పన్ను తగ్గాలి..

బడ్జెట్‌లో మెజారిటీ ట్యాక్స్‌పేయర్స్ కోరేదిదే రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) రేట్లు తగ్గాలనే అత్యధిక వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కోరుకుంటున్నట్టు బుధవారం గ్రాంట్ థోంటన్ భారత్ ప్రీ-బడ్జెట్ సర్వే తెలిపింది.

రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) రేట్లు తగ్గాలనే అత్యధిక వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కోరుకుంటున్నట్టు బుధవారం గ్రాంట్ థోంటన్ భారత్ ప్రీ-బడ్జెట్ సర్వే తెలిపింది. 57 శాతం మందిది ఇదే మాట అని స్పష్టం చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ క్రమంలో తాజా సర్వే ఫలితాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

ప్రోత్సాహకాలు పెరగాలి

ప్రస్తుతం వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల్లో 72 శాతం మంది కొత్త ఆదాయ పన్ను విధానాన్నే ఎంచుకుంటున్నారు. అయినప్పటికీ 63 శాతం మంది పాత ఆదాయ పన్ను విధానం కిందనున్న ప్రోత్సాహకాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడుతున్నట్టు సర్వే పేర్కొన్నది. ఇక కొత్త పన్ను విధానంలోనూ పన్ను రేట్లు తగ్గాలని దాదాపు 46 శాతం మంది డిమాండ్ చేస్తుండగా, ఈసారి పన్ను మినహాయింపు పరిమితుల్ని పెంచుతారన్న విశ్వాసాన్ని 26 శాతం మంది వ్యక్తం చేశారు. ఈ సర్వేలో 500 మందికిపైగా పాల్గొనగా, వ్యక్తిగత ఆదాయ పన్ను తగ్గి, వ్యక్తుల ఆదా యం పెరిగేలా రాబో యే బడ్జెట్ నిర్ణయాలుండాలని అంతా కోరుకుంటున్నట్టు గ్రాంట్ థోంటన్ వెల్లడించింది.

10 సర్వేలో డిమాండ్లు

కొత్త ఆదాయ పన్ను విధానం కింద హౌజ్ ప్రాపర్టీ నష్టాలను తమ వ్యక్తిగత ఆదాయాలకు తగ్గట్టు సర్దుబాటు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని 53 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు.

పాత ఆదాయ పన్ను విధానంలో సర్దుబాట్ల పరిమితిని పెంచాలని లేదా రూ.2 లక్షల పరిమితిని తొలగించాలని సుమారు 47 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ డిమాండ్ చేస్తున్నారు.

నష్టాల సర్దుబాటుతో నిర్మాణ రంగంలో పెట్టుబడులకు దన్ను లభిస్తుందని మెజారిటీ వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులు అభిప్రాయపడుతున్నారు.

# మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25.. ధర, ఫీచర్లు ఇవే



దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంఛ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఎస్25, ఎస్ 25ం ఫోన్ల ధర, ఇతర వివరాలు..

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25ం ఫోన్లు 12జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజ్, 12జీబీం512జీబీ వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్ 25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలోడ్ డిస్‌ప్లే, 120 రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్ 25ంలో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి.

50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25ంలో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25ం బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.

ఎస్ 25 అల్ట్రా ఫోన్ల ధర, ఇతర వివరాలు..

ఎస్ 25 అల్ట్రా మూడు వేరియంట్లలో లభించనుంది. 12జీబీ ర్యామ్ ం 256జీబీ స్టోరేజ్, 12జీబీ ర్యామ్ ం 51జీబీ స్టోరేజ్, 12 జీబీ ర్యామ్ ం 1టీబీ స్టోరేజ్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. ఈ ఫోన్ల ధరలు రూ.1,29,999 నుంచి ప్రారంభమవుతాయి. టైటానియం బ్లాక్, గ్రే, సిల్వర్‌బ్లూ, వైట్ బ్లూ రంగుల్లో లభిస్తాయి. 6.9 ఇంచెస్ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 2,600 నిట్స్ బ్రైట్‌నెస్, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేటు ఉంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, ఆండ్రాయిడ్ 15 ఓఎస్ ఆధారిత వన్ యూఐ 7తో ఇది పని చేస్తుంది. దీనికి కూడా 7 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇవ్వనున్నారు. ఇందులో 45 వాట్స్‌కి సపోర్ట్ చేసే 5000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇందులో అధునాతనమైన కెమెరా ఫీచర్లు ఉన్నాయి. మొత్తం వెనక వైపు 4 కెమెరాలు ఇచ్చారు. 200 ఎమ్‌పీ ప్రైమరీ కెమెరా, 50 ఎమ్‌పీ అల్ట్రా వైడ్ కెమెరా, 50 ఎమ్‌పీ టెలీ ఫొటో కెమెరా, 10 ఎమ్‌పీ టెలిఫొటో కెమెరా అమర్చారు. సెల్ఫీ కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది.

# వారానికి 90 గంటల పని విధానంపై ఆసక్తికర వ్యాఖ్యలు



రోజులో ఎనిమిది, తొమ్మిది గంటలకు మించి ఎక్కువ పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించలేరని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా తెలిపారు. ఇటీవల లారెన్స్ అండ్ టూబ్రో చైర్మన్ చేసిన వారంలో 90 గంటల పనిపై కీలక వ్యాఖ్యలు చేశారు.

రోజులో ఎనిమిది, తొమ్మిది గంటలకు మించి ఎక్కువ పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించలేరని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా తెలిపారు. ఇటీవల లారెన్స్ అండ్ టూబ్రో చైర్మన్ చేసిన వారంలో 90 గంటల పనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారాల్లో కూడా తన ఉద్యోగులను పని చేయించలేకపోతున్నందుకు తాను చింతిస్తున్నానని సుబ్రహ్మణ్యన్ పేర్కొన్నారు. తాజాగా ఓ వైబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అదార్ పూనావాలా మాట్లాడుతూ.. మనిషి ఎంత వరకు భరించగలుగుతాడన్నారు. ఎనిమిది, తొమ్మిది గంటలకు మంచి పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించేరన్నారు. కొన్ని సార్లు ఎక్కువగా పని చేయాల్సి వస్తుందన్నారు. కానీ, ప్రతిరోజూ అలా చేయడం సాధ్యం కాదన్నారు.

సోమవారం నుంచి ఆదివారం వరకు ఆఫీసుల్లోనూ పని చేయలేరని చెప్పారు. ఇది కొంచెం ఆచరణాత్మకం కాదన్నారు. తాను కరోనా సమయంలో రాత్రి 11 గంటల వరకు ఇంటికి వెళ్లేవాడనని తెలిపారు. పనిలో ఎంత సమయం వెచ్చించాలన్న విషయం మనం ఉన్న పరిస్థితులను బట్టి ఉంటుందన్నారు. ఎవరైనా కొత్త వ్యాపారాన్ని మొదలు పెడితే.. లక్ష్యాన్ని సాధించేందుకు ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుందన్నారు. పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కష్టపడి పని చేసేందుకు వేరే ప్రత్యామ్నాయం లేదన్న ఆయన.. ఎంత వ్యూహాత్మకంగా, నాణ్యంగా చేస్తున్నామనేదే కీలకమైన విషయమన్నారు. ఎల్అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 90 గంటల పని విధానాన్ని సమర్థించారు. ఆయన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. అంతకు ముందు ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సైతం 70 గంటలు పని చేయాలన్న విషయం తెలిసిందే.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్పల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైన మార్కెట్లు.. చివరి వరకు గ్రీన్ మార్క్‌లోనే కొనసాగాయి. క్రితం సెషన్ పోలిస్తే సెన్సెక్స్ 76,414.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది.

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్పల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైన మార్కెట్లు.. చివరి వరకు గ్రీన్ మార్క్‌లోనే కొనసాగాయి. క్రితం సెషన్ పోలిస్తే సెన్సెక్స్ 76,414.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 76,743.54 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. ట్రేడింగ్‌లో దాదాపు 2,017 షేర్లు లాభాలపడ్డాయి. మరో 1,780 షేర్లు పతనమయ్యాయి.

నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభపడ్డాయి. బీపీసీఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పవర్ గ్రిడ్ కార్ప్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు రెండుశాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం పెరిగింది. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మీడియా, ఫార్మా రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి. మరోవైపు ఆయిల్, గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు నష్టపోయాయి.

## బీఎస్ఎన్ఎల్ సరికొత్త కొత్త ప్లాన్..!




ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎస్ఎస్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది. యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాలని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ ఎల్ పేర్కొంటుంది. ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది. ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ టూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు. ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్లాన్‌లతో పోలిస్తే.. ఈ ప్లాన్ చౌకగా ఉంటుందని టెలికాం దిగ్గజం పేర్కొంటుంది.

# సామాన్యుడి పెళ్లి బరాత్‌కు పెద్ద ఎత్తున భద్రత..

సామాన్యంగా ఎవరి పెళ్లి బరాత్‌లో అయినా స్నేహితులు, బంధువులు.. చుక్కా ముక్కా ఉంటాయి. అలాగే పెద్ద ఎత్తున డీజేలు పెట్టుకుంటూ.. ఉల్లాసంగా, ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ రచ్చ చేస్తుంటారు. కానీ మనం ఇప్పుడు చూడబోయే పెళ్లి బరాత్‌లో మాత్రం బంధువులతో పాటు పోలీసులు కూడా ఉన్నారు. అలా అని వారేమీ కొత్త పెళ్లి జంటకు స్నేహితులు కాదు. ఒక సామాన్యుడి భద్రత కోసమే వారంతా అతడి బరాత్‌కు వచ్చారు. మరి అందుకు గల కారణాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

బరాత్ అనగానే.. అందరికీ కొత్త పెళ్లి జంటతో పాటు వారి బంధువులు, స్నేహితులు పెద్ద పెద్ద డీజేలు పెట్టుకుని డ్యాన్సులు చేయడం గుర్తుకు వస్తుంది. అలాగే చుక్క, ముక్కలు తీసుకుంటూ అక్కడికి వచ్చిన వారంతా రచ్చ చేయడం కూడా మనకు తెలుసు. కానీ మనమిప్పుడు చూడబోయే పెళ్లి బరాత్‌లో మాత్రం బంధువులు, స్నేహితులతో పాటు పోలీసులు కూడా ఉన్నారు. మొత్తం 400 మంది పోలీసులు తుపాకీలు, లాఠీలు చేత పట్టుకుని ఆ బరాత్‌కు వచ్చారు. అలా అని కొత్త జంటకు వారంతా స్నేహితులు



అనుకుంటున్నారేమో. అదేం కాదండీ.. యూనిఫాంలోనే వారంతా అక్కడకు వచ్చి భద్రత చేపట్టారు. పెళ్లి బరాత్‌కు పోలీసులు ఎందుకంత భద్రత కల్పించారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

రాజస్థాన్‌లోని అజ్మీర్ జిల్లా శ్రీనగర్ గ్రామానికి చెందిన మోహన్ బకోలియా దళిత కుటుంబానికి చెందిన వాడు. అయితే ఇటీవలే మోహన్ బకోలియా తన కుమారుడు లోకేష్‌కు.. లావెరా గ్రామానికి చెందిన నారాయణ్ కొర్వాల్ కుమార్తె అరుణతో పెళ్లి నిశ్చయం చేశాడు. జనవరి 21వ తేదీన వీరి పెళ్లికి ముహూర్తం కూడా ముందే పెట్టుకున్నారు. అయితే తమ సంప్రదాయం ప్రకారం పెళ్లిరోజు అబ్బాయి.. అమ్మాయి ఇంటికి బరాత్‌గా రావాలి. అయితే బరాత్‌లో భాగంగా పెళ్లి కొడుకు గుర్రంపై కూర్చుంటాడు. ఈ విషయాలన్నీ ముందుగానే ఇరుకుటుంబాల పెద్దలు చర్చించుకున్నారు. అయితే ఓ దళిత వర్గానికి చెందిన వరుడు గుర్రంపై వస్తాడన్న విషయం తెలుసుకున్న గ్రామ అగ్ర వర్ణాల ప్రజలు.. అందుకు తాము ఒప్పుకోమని చెప్పారు. నారాయణ్ కొర్వాల్‌ను పిలిపించి మరీ బరాత్ చేయడానికి వీల్లేదని వివరిం చారు. కానీ ముందుగానే అబ్బాయి తరఫు వాళ్లకు బరాత్ చేసేందుకు ఓకే చెప్పిన ఇతడు.. ఏం చేయాలా అని ఆలోచించాడు. ఈక్రమంలోనే స్థానికంగా ఉన్న మానవ్ వికాస్ అవమ్ అధికార్ కేంద్ర సంస్థాన్ కార్యదర్శి సహా కార్యకర్తలను కలిశారు. వారి సాయంతోనే జాతీయ మావ హక్కుల కమిషన్‌కు లేఖ రాశారు. ఆపై స్థానిక పోలీసు అధికారులను కలిసి విషయం చెప్పగా.. వారు కూడా భద్రత కల్పిస్తామ న్నారు. ముఖ్యంగా మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించి భద్రత ఎక్కువగానే ఉండాలని పోలీసులు అధికారులకు చెప్పడంతో.. పెళ్లి రోజు 400 మంది పోలీసులను గ్రామానికి పంపేందుకు ఒకే చెప్పారు. అలా పెళ్లి రోజు గ్రామానికి చేరుకున్న పోలీసులు ముందుగా అగ్రవర్ణ కులాలను కలిసి ఇదే విషయమై చర్చించగా .. వారు ఎలాంటి ఇబ్బంది కల్గించబోమని హామీ ఇచ్చారు. అయినప్పటికీ బరాత్ పూర్తయ్యే వరకు పోలీసులు అక్కడే ఉండ గా.. స్నేహితులు, బంధువులు డ్యాన్సులు చేస్తూ బరాత్‌ను పూర్తి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. మీరు కూడా ఓసారి లుక్కేసేయండి.

# అసుదుద్దీన్ ఓవైసీ కుంభమేళాలో పాల్గొన్నారా..?

మహాకుంభ మేళాలో పాల్గొనడం కోసం ప్రతి రోజూ లక్షలాది మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ తరలి వెళ్తున్నారు. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా నదిలో స్నానాలు చేయగా.. మొత్తం 45 కోట్ల మంది వరకూ గంగా నదిలో స్నానం చేస్తారనే అంచనాలు ఉన్నాయి. మహా కుంభ మేళాలో అనేక మంది ప్రముఖులు ఇప్పటికే స్నానాలు చేయగా.. ఏఐ ద్వారా చాలా మంది సెలబ్రిటీలు గంగా నదిలో స్నానం చేస్తున్నట్లుగా ఉన్న ఫొటోలు క్రియేట్ చేస్తున్న ఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

ప్రయాగ్‌రాజ్ వేదికగా జరుగుతున్న మహా కుంభమేళాకు భారీ ఎత్తున జనం తరలి వస్తున్నారు. నిత్యం లక్షలాది మంది భక్తులు గంగా నదిలో స్నానం ఆచరిస్తున్నారు. మహా కుంభమేళాకు సంబంధించి నిత్యం పెద్ద సంఖ్యలో వార్తలొస్తున్నాయి. అలాగే ఫేక్ న్యూస్, తప్పుదోవ పట్టించే వార్తలు కూడా సోషల్ మీడియాలో భారీగానే వస్తున్నాయి. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ప్రయాగ్ రాజ్ వెళ్లి గంగా నదికి నమస్కరిస్తున్నట్లుగా ఓ వీడియో కనిపించింది.

### వాస్తవమేంటి?

**ఈ వీడియో నిజమేనా అని తెలుసుకోవడం కోసం మేం ముందుగా అసదుద్దీన్ ఓవైసీ ఎక్స్ హ్యాండిల్‌ను పరిశీలించాం. ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభ మేళా 2025 జనవరి 13న ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకూ ఆయన ఎక్స్ ఖాతాలో ఇలాంటి పోస్టులేవీ కనిపించలేదు. తర్వాత సంబంధిత కీవర్డ్స్‌తో గూగుల్‌లో సెర్చ్ చేశాం. దీనికి సంబంధించిన కథనాలు కనిపించలేదు.**

కాషాయ వస్త్రాలు, కాషాయ రంగు టోపీ ధరించి.. మెడలో రుద్రాక్ష మాలతో ఉన్న అసదుద్దీన్ ఓవైసీ గంగా నదికి ప్రణామం చేస్తుండగా.. ఆయన పక్కనే సాధువులు ఉన్న



వీడియోను హిందు తనవాలా యోగేష్ అనే ఎక్స్ హ్యాండిల్‌లో జనవరి 17న పోస్ట్ చేశారు. 'మన వారసుల పాపాలను పోగొట్టుకోవడానికి మహ కుంభ మేళాకు వస్తాం' అని దీనికి క్యాప్షన్ జోడించారు.

దీంతో యూజర్ పోస్టు చేసిన వీడియో స్క్రీన్ షాట్ తీసి టూల్ ద్వారా పరీక్షించగా.. అది ఫేక్ ఇమేజ్ అయ్యే అవకాశం 91.07 శాతం ఉందని తేలింది. ముస్లిం నేత అసదుద్దీన్ ఓవైసీ మహా కుంభమేళాకు వస్తే అది పెద్ద వార్త అవుతుంది. కానీ ప్రధాన మీడియాలో ఎక్కడా దీనికి సంబంధించి వార్తలు కనిపించలేదు.

అని ఎక్స్‌లో సెర్చ్ చేయగా.. ఓవైసీ గంగా నదిలో స్నానం చేస్తున్నట్టుగా ఉన్న వీడియోను మరికొందరు షేర్ చేయడం కనిపించింది.

లోక్‌పహల్ జన్‌మంచ్ అనే ఎక్స్ హ్యాండిల్‌లో మాత్రం ఇది ఏఐతో రూపొందించిన వీడియో అని పేర్కొన్నారు. మరోవైపు ఏఐ టూల్స్ సైతం వైరల్ అవుతోన్న వీడియో స్క్రీన్ షాట్ ఫేక్ ఇమేజ్ అని తేల్చడంతో.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రూపొందించిన వీడియో అని సజగ్ టీమ్ నిర్ధారణకు వచ్చింది.

మజ్లిస్ నేత అసదుద్దీన్ ఓవైసీ ప్రయాగ్ రాజ్‌లోని మహాకుంభ మేళాలో పాల్గొన్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న క్లెయిమ్ అవాస్తవం. ఇది ఏఐ సాయంతో రూపొందించిన వీడియో అని సజగ్ టీమ్ దర్యాప్తులో తేలింది. బాలీవుడ్ నటులు, అంతర్జాతీయ ప్రముఖులు మహా కుంభ మేళాకు వచ్చారంటూ కొద్ది రోజుల ముందు కూడా ఫొటోలు వైరల్ కాగా.. అవి ఫేక్ అని సజగ్ టీమ్ తేల్చింది.

# మహారాష్ట్ర రైలు ప్రమాదానికి కారణం టీ అమ్మే వ్యక్తేనట..

మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో బుధవారం రోజు ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో మొత్తంగా 12 మంది చనిపోగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ ప్రమాదం సంభవించడానికి కారణం టీ అమ్ముకునే వ్యక్తి అని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తెలిపారు. అసలు టీ అమ్ముకునే వ్యక్తి ఏ చేయడం వల్ల ఈ ప్రమాదం జరిగింది.. అంత మంది ఎలా చనిపోయారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో బుధవారం రోజు ఘోర రైలు ప్రమాదం జరిగింది. ముఖ్యంగా ఈ ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ముంబయికి 400 కిలో మీటర్ల దూరంలో జరిగిన ఈ ప్రమాదంలో.. చనిపోయిన వారి మృతదేహాలు మొత్తం నుజ్జునుజ్జుగా మారాయి. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా.. రైల్లో మంటలు చెలరేగాయన్న వదంతుల వల్లే ప్రమాదం సంభవించిందని వివరించారు. కానీ తాజాగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్.. ఈ ప్రమాదానికి అసలైన కారకుడు టీ అమ్ముకునే వ్యక్తి అని తెలిపారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో నుంచి మహారాష్ట్రలోని ముంబైకి ప్రయాణిస్తున్న పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయని వదంతులు వచ్చాయి. ముఖ్యంగా ఈ మాటలు విన్న పలువురు ప్రయాణికులు భయంతో చైన్ లాగారు. రైలు పూర్తిగా ఆగక ముందే ప్రాణాలు రక్షించుకోవాలనే ఆత్రంతో.. రైలు నుంచి కిందకు దూకారు. అప్పటికే రైలు నడుస్తుండడంతో.. పక్కనున్న పట్టాలపై పడిపోయారు. అయితే వారంతా అక్కడి నుంచి లేచి పక్కకెళ్లోలోపే అటుగా వస్తున్న కర్ణాటక ఎక్స్‌ప్రెస్ కింద పడి ప్రాణాలు కోల్పోయారు.



ఈ ప్రమాదంలో మొత్తంగా 12 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో చనిపోయిన వారి మృతదేహాలు మొత్తం నుజ్జునుజ్జు అయ్యాయి. కాళ్లు, చేతులు, తల.. ఇలా శరీరంలోని అనేక భాగాలు ఒక్కొక్కరివీ ఒక్కో చోట పడ్డాయి. అలాగే క్షతగాత్రులకు సైతం తీవ్ర గాయాలు అయ్యాయి. ముఖ్యంగా విషయం గుర్తించిన తోటి ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. తీవ్ర గాయాలపాలైన వారిని అంబులెన్సుల ద్వారా స్థానిక ఆస్పత్రులకు తరలించారు.

అయితే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులకు ఈ ప్రమాదం వెనుక ఉన్న అసలు కారణాలు తెలిశాయి. ముఖ్యంగా రైల్లో మంటలు చెలరేగుతున్నాయన్న పుకార్లు లేవడంతోనే వారంతా ప్రాణాలు కాపాడుకునేందు రైలు నుంచి దూకి.. ప్రమాదం బారిన పడ్డారని బుధవారం రోజే వెల్లడించారు.

అయితే తాజాగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఈ ఘటన వెనుక ఉన్న అసలైన కారకుడి గురించి వివరించారు. రైల్లో టీ అమ్ముకునే వ్యక్తే ముందుగా.. రైల్లో ప్రమాదం సంభవించిందని పుకారు సృష్టించాడని తెలిపారు. ఆ వార్తలు విన్న తోటి ప్రయాణికులు.. మంటలు వస్తున్నాయంటూ పెద్ద ఎత్తున కేకలు పెట్టగా.. అందరూ ప్రాణాలు కాపాడుకోవాలని చైన్ లాగి రైలు నుంచి దూకినట్లు స్పష్టం చేశారు.

## బుచ్చిబాబుకి మెగా ఫ్యాన్స్ థాంక్స్





రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్'పై మెగా ఫ్యాన్స్ ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. అయితే ఈ సినిమాకి విమర్శకుల ప్రశంసలు దక్కినా.. నెగిటివిటీని మూటకట్టుకుంది. కావాలని కొంతమంది నెగిటివ్ ప్రచారం చేయగా.. కంటెంట్ పరంగానూ విమర్శలకు తావిచ్చేలా ఉండటంతో 'గేమ్ ఛేంజర్' సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచింది. అయితే ఇప్పుడు మెగా ఫ్యాన్స్ ఆశలన్నీ రామ్ చరణ్ తదుపరి చిత్రంపైనే ఉన్నాయి. గేమ్ ఛేంజర్ తరువాత రామ్ చరణ్.. బుచ్చిబాబు దర్శకత్వంలో పనిచేస్తుండగా.. ఈ సినిమాకి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ ఏంటంటే..

'ఆర్ఆర్ఆర్' సినిమాతో గ్లోబల్ స్టార్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న రామ్ చరణ్ ఇటీవల 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమా 2025 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి తీవ్రంగా నిరాశ పరిచింది. చరణ్ డ్యూయెల్ రోల్‌లో నటించిన ఆ సినిమా నిర్మాతకు భారీ నష్టాలు మిగిల్చిందనే వార్తలు వస్తున్నాయి. అయితే అప్పన్న పాత్రలో చరణ్ నటన బాగుందని విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సినిమా ఫ్లాప్ అయినా రామ్ చరణ్ ట్రోల్స్‌కి మాత్రం గురి కాకపోవడం ఊరట కలిగించే విషయం. ప్రస్తుతం అందరి దృష్టి బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్‌సీ16 సినిమాపై ఉంది.

మొదటి సినిమా 'ఉప్పెన'తో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న దర్శకుడు బుచ్చిబాబు రెండో సినిమాకే రామ్ చరణ్‌ని డైరెక్ట్ చేసే అవకాశం దక్కించుకున్నారు. సుకుమార్ శిష్యుడైన బుచ్చిబాబు గురువుకి తగ్గ శిష్యుడని మొదటి సినిమాతో ప్రశంసలు దక్కించుకున్నారు. అందుకే రామ్ చరణ్ వంటి స్టార్ ఆయనతో సినిమాను చేసేందుకు సిద్ధం అయ్యారు. రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న సినిమా గురించి, కథ గురించి ఎన్నో పుకార్లు షికార్లు చేశాయి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. పుకార్ల గురించి పట్టించుకోకుండా పూర్తిగా సినిమా మేకింగ్‌పైనే దర్శకుడు బుచ్చిబాబు దృష్టి పెట్టారు.


'గేమ్ ఛేంజర్' సినిమా ప్రమోషన్స్ కోసం గ్యాప్ తీసుకున్న రామ్ చరణ్ తిరిగి ఆర్‌సీ16 షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. సినిమా కొత్త షెడ్యూల్‌ను దర్శకుడు మొదలు పెట్టారు. గేమ్ ఛేంజర్ ఫ్లాప్‌తో నిరాశలో ఉన్న మెగా ఫ్యాన్స్ కోసం ఈ ఏడాదిలోనే చరణ్ సినిమాను తీసుకు వస్తే బాగుంటుందని అంతా భావిస్తున్నారు. మెగా కాంపౌండ్‌లోనూ అదే అభిప్రాయం ఉంది. సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేయడం ద్వారా గేమ్ ఛేంజర్ డ్యామేజ్‌ని తగ్గించాలని భావిస్తున్నారు. అందుకే బుచ్చిబాబుకి ఈ ఏడాదిలోనే సినిమా విడుదల చేసే విధంగా షూటింగ్ ముగించాలని మెగా కాంపౌండ్ నుంచి రిక్వెస్ట్ వచ్చిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

అందుకు తగ్గట్లుగానే సినిమాను స్పీడ్‌గా ముగించాలని బుచ్చిబాబు షూటింగ్ చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ వర్క్‌కి దాదాపు ఏడాది సమయం తీసుకున్న బుచ్చిబాబు సినిమా షూటింగ్‌ను ఏడాది లోపే ముగించే విధంగా స్పీడ్‌గా దూసుకు పోతున్నారు. ఆగస్టు వరకు సినిమా షూటింగ్ పూర్తి చేసి దసరా లేదా దీపావళి కానుకగా సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నారు. ఇదే ఏడాదిలో సినిమాని విడుదల చేస్తే కచ్చితంగా మెగా ఫ్యాన్స్ బుచ్చిబాబుకు థాంక్స్ చెప్పడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

తాజాగా ప్రారంభం అయిన షెడ్యూల్‌లో రామ్ చరణ్ జాయిన్ అయ్యారు. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలు షూట్ చేయబోతున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించనున్న విషయం తెల్సిందే. రంగస్థలం చిట్టిబాబు తరహాలో సినిమాలో చరణ్ లుక్ ఉంటుందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

# అన్నయ్య కోసం వెనక్కి తగ్గుతాడా?





మాస్ మహారాజా రవితేజ సోలోగా హిట్టు కొట్టి రెండేళ్లు దాటిపోయింది. 'ధమాకా' తర్వాత ఆయన్నుంచి వచ్చిన ఏ సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర ఆశించిన సక్సెస్ సాధించలేదు. 'వాల్తేరు వీరయ్య' హిట్టైంది కానీ, అది చిరంజీవి ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇక 'రావణాసుర', 'టైగర్ నాగేశ్వరరావు', 'ఈగల్', 'మిస్టర్ బచ్చన్' లాంటి బ్యాక్ టూ బ్యాక్ నాలుగు సినిమాలు డిజాస్టర్లుగా మారాయి. అందుకే ఈసారి 'మాస్ జాతర' మూవీతో తప్పకుండా హిట్టు కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఇప్పుడు రవితేజ డేట్ మీద మెగాస్టార్ కన్నేసినట్లుగా టాక్ వినిపిస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రవితేజ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మాస్ జాతర'. తనకు కలిసొచ్చిన పోలీసాఫీసర్ పాత్ర చేస్తున్నారు. ఈ సినిమాతో భోగవరపు భాను అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా రవితేజ బర్త్ డే స్పెషల్ గా వచ్చిన మాస్ ర్యాంపేజ్ గ్లింప్స్ కూడా మాస్ రాజా ఫ్యాన్స్ కి విపరీతంగా నచ్చేసింది. మే 9వ తేదీ కోసం అందరూ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే అదే రోజున సినిమా థియేటర్లలో విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. కానీ అదే డేట్ కి 'విశ్వంభర' సినిమాని తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది.

చిరంజీవి హీరోగా వశిష్ఠ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ముందుగా ఈ చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేసుకున్నారు. ఆ తర్వాత కొత్త విడుదల తేదీని ప్రకటించలేదు. సమ్మర్ సీజన్ లో మంచి డేట్స్ అన్నీ లాక్ అయిపోవడంతో, వీటి మధ్యలో మెగా మూవీని ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని ఫ్యాన్స్ అంతా ఆతృతగా వేచి చూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం మే 9వ తారీఖున విడుదల చేయడానికే మెగాస్టార్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

మే 9వ తేదీకి టాలీవుడ్ లో మంచి హిస్టరీ ఉంది. 'ప్రేమించుకుందాం రా' 'మహానటి' 'మహర్షి' లాంటి సక్సెస్ ఫుల్ మూవీస్ ఆ డేట్ కే వచ్చాయి. పాతికేళ్ల క్రితం చిరు నటించిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' సినిమా కూడా అదే రోజున రిలీజై సంచలన విజయం సాధించింది. యాదృచ్ఛికంగా ఇప్పుడు 'విశ్వంభర' చిత్రాన్ని ఆ తేదీకే విడుదల చేస్తారని అంటున్నారు. ఇప్పటికే ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ టాకీ పార్ట్ దాదాపుగా కంప్లీట్ అయిపోయింది. శివరాత్రికి విడుదల తేదీని అనౌన్స్ చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ నిజంగానే చిరు మే 9కే రావాలని ఫిక్స్ అయితే, అన్నయ్య కోసం రవితేజ వెనక్కి తగ్గుతాడా? 'మాస్ జాతర'ను వాయిదా వేసుకుంటారా? లేదా ఇద్దరూ బాక్సాఫీర్ బరిలో దిగుతారా? అనేది ఆసక్తికరంగా మారింది.



## నా పరువు నిలబెట్టండి...

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన 'తండేల్' సినిమా అంచనాలు పెంచుతూ ట్రైలర్ విడుదలైంది. తాజాగా వైజాగ్‌లో జరిగిన 'తండేల్' సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా చైతూ మాట్లాడుతూ తాను వైజాగ్ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాను, తన ఇంట్లో రూలింగ్ పార్టీ వైజాగ్ అంటూ కలెక్షన్ల గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'తండేల్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్‌లో భారీ ఎత్తున నిర్వహించారు. హీరో నాగ చైతన్య, నిర్మాత అల్లు అరవింద్, దర్శకుడు చందు మొండేటితో పాటు చిత్ర యూనిట్ సభ్యులు, సినీ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు. నాగ చైతన్య మొదటి సారి మత్స్యకారుడిగా కనిపించబోతున్నారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో నాగ చైతన్యకు జోడీగా సాయిపల్లవి నటించడం ప్రధాన ఆకర్షణగా చెప్పుకోవచ్చు. సాయి పల్లవికి టాలీవుడ్‌లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాలో ఆమె నటనతో సినిమా స్థాయిని మరింతగా పెంచిందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ సినిమా ట్రైలర్ లాంచ్‌లో ఆమె పాల్గొనాల్సి ఉన్నా తీవ్రమైన జ్వరం కారణంగా ఆ డాక్టర్లు ప్రయాణాలు చేయవద్దని సూచించారట. అందుకే ఆమె రాలేక పోయిందని అల్లు అరవింద్ చెప్పుకొచ్చారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నాగ చైతన్య మాట్లాడుతూ సినిమా కోసం చాలా కష్టపడ్డామని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా తండేల్ ఉంటుందని అన్నారు. రాజు పాత్ర ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. వైజాగ్ అమ్మాయి శోభితని ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. వైజాగ్ లో తన సినిమాకి వసూళ్లు ఎక్కువ రాకుంటే ఇంట్లో పరువు పోతుందని సరదాగా ఫ్యాన్స్‌ని ఉద్దేశించి అన్నారు. తన పరువు నిలపాలంటే వైజాగ్‌లో తండేల్ సినిమాకు అత్యధిక వసూళ్లు ఇవ్వాలంటూ ఫ్యాన్స్‌కి నాగ చైతన్య రిక్వెస్ట్ చేశారు. నాగ చైతన్య మాటలకు అంతా గట్టిగా నవ్వారు. అంతే కాకుండా చైతూ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల నాగ చైతన్య, శోభితల వివాహం వైభవంగా జరిగింది. పెళ్లి తర్వాత నాగ చైతన్య నుంచి రాబోతున్న మొదటి సినిమా కావడంతో 'తండేల్' చాలా స్పెషల్ మూవీగా అంతా భావిస్తున్నారు. ఫిబ్రవరి 7న రాబోతున్న ఈ సినిమా ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

## బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న సైఫ్ అలీఖాన్ కొడుకు..



సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు.

12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహీంద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహార్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫోటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## వైజాగ్ రోడ్లపై రావు రమేశ్, సందీప్ కిషన్..





ఇంప్రెసివ్‌గా మజాకా బ్యాచిలర్స్ ఆంథెమ్ సాంగ్ సందీప్ కిషన్ ప్రస్తుతం ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో మజాకా చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు, తమిళంలో మంచి ఫాలోయింగ్ ఉన్న యాక్టర్ సందీప్ కిషన్. ప్రస్తుతం ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో మజాకా చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో కనిపిస్తూ సందడి చేస్తున్నాడు.

తాజాగా ఈ మూవీ నుంచి బ్యాచిలర్స్ ఆంథెమ్‌ను విడుదల చేశారు. వైజాగ్ ఆర్కే బీచ్ వెంబడి సందీప్ కిషన్, రావు రమేశ్ అండ్ గ్యాంగ్ పాడుకుంటున్న ఈ పాట యూత్‌ను ఆకట్టుకునే సాగుతూ ఇంప్రెస్ చేస్తోంది. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను లియోన్ జేమ్స్ కంపోజిషన్‌లో ధనుంజయ్ సీపాన పాడాడు.

ఆర్కే బీచ్‌లో మందుకొడుతున్న ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకొచ్చాం సార్.. హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైన టీజర్.. సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు క్లారిటీ ఇచ్చేసింది. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా..

విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ రీతూ వర్మ డైలాగ్స్ సరికొత్తగా సాగుతున్నాయి.

## మ్యాజిక్ వర్క్అవుట్ అవుతుందా..?





కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్క్అవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్'. నాగచైతన్య నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,